నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శనివారం | 14 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సాహితి హాస్పిటల్ వారి సహకారంతో బైపాస్ రోడ్డులోని గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 96 మందికి రక్త పరీక్షలు, షుగర్, బీపీ టెస్టులు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ సి. వనజరెడ్డి, జిల్లా ట్రెజరర్ ప్రసాద్, రెడ్‌క్రాస్ యూత్ కన్వీనర్ ఆకాష్ ప్రీతం, రెడ్ క్రాస్ సభ్యులు, సాహితీ హాస్పిటల్ తరపున మేనేజింగ్ డైరెక్టర్ రాము, డాక్టర్ శ్రీనివాస్ ఎం.డి జనరల్ మెడిసిన్, డ్యూటీ డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు. తెలంగాణ వికాస్ బ్యాంక్ తరపున ఆర్ఎం పి. సమత, చీఫ్ మేనేజర్ హరీష్, రీజనల్ రామకృష్ణ ,పి నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు

11వ గేటు ద్వారా దిగువకు వదులుతున్న అధికారులు



నవతెలంగాణ-పుల్కల్

ఇప్పటికే నిండుకుండలా మారిన సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి భారీ మొత్తంలో వరద నీరు వస్తున్నది. దాంతో అప్రమత్తమైన సింగూరు ప్రాజెక్టు అధికారులు శుక్రవారం సాయంత్రం 6 సమయంలో 11వ గేటును సుమారు 1.5 మీటర్లు ఎత్తి దిగువకు నీరు వదులుతున్నారు. కాబట్టి గొర్రెల కాపరులు, మత్స్య కార్మికులు, మంజీర నది వైపు వెళ్ళవద్దని అధికారులు సూచించారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో ప్రాజెక్టు ఎగువ భాగం నుంచి అధిక నీరు వస్తే మరికొన్ని గేట్లు ఎత్తాల్సి వస్తుందన్నారు. కాబట్టి ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా మంజీరా నది వైపు గ్రామాల్లో కార్యదర్శిలు ఎప్పటికప్పుడు తమ గ్రామాల్లో దండోరా వేయించాలన్నారు. ఏ ఒక్క గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం వహించినా.. వారిపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏచూరి మృతి దేశానికి, పీడిత ప్రజలకు తీరని నష్టం

- భావితరాలకు సీతారాం ఏచూరీ జీవితం ఎంతో ఆదర్శప్రాయం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ అధ్వర్యంలో ఏచూరి సంతాప సభ



నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని నష్టమని, భావి తరాలకు సీతా రాం ఏచూరి జీవితం ఎంతో ఆదర్శప్రాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయం కేవల్ కిషన్ భవన్లో సీతారం ఏచూరి సంతాప సభను శుక్రవారం నిర్వహించి.. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరీ మృతి కార్మిక వర్గానికి, పీడిత ప్రజలకు అత్యంత లోటు అన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టినా వామపక్ష భావాలవైపు ఆకర్షితుడై ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించడంలో కీలక భూమిక పోషించారన్నారు. హైదారాబాద్ లో చదివిన ఏచూరి వామ పక్ష భావాలవైపు ఆకర్షితుడవుతుండటంతో ఆయన తల్లిద ండ్రులు ఢీల్లీ తీసుకు వెళ్ళారన్నారు. అయినప్పటికీ ఆయ నలోని వామపక్ష భావజాలాన్ని దూరం చేయలేకపోయారన్నారు. ఢీల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ అధ్యక్షుడిగా 3 దఫాలు ఎన్నికయ్యారన్నారు. జేఎన్‌యూలో ప్రకాష్ కరత్, బృందా కరత్ సహచరునిగా వున్న విషయాన్ని గుర్తు చేశారు. 1985లో కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన సీతారాం ఏచూరి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంబంధాల విభాగాలకు నేతృత్వం వహించారన్నారు. వియత్నాం, చైనా, రష్యా తదితర దేశాలతో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తిపై సైద్ధాంతిక చర్చలు జరిపారని గుర్తు చేశారు. ఆర్థిక రంగాన్ని విశ్లేషించడంలో దేశంలోనే ఏచూరిని మించిన వారు ఉండకపోవచ్చున్నారు. పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యునిగా ఆయన ఉపన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని గుర్తు చేశారు. సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ లాంటి వారు కూడా వారి సెషన్ లేనప్పటికీ, ఏచూరి ప్రసంగాలు వినేందుకు పార్లమెంట్‌కు హాజరైన సందర్భాలున్నాయ న్నారు. సైద్ధాంతిక, రాజకీయ దృఢచిత్తం, స్నేహపూర్వకంగా మెలిగేతత్వం, నేర్చుకునే గుణగణాలున్న వ్యక్తి ఏచూరి అని విశ్లేషించారు. 2015 విశాఖపట్నం మహాసభల్లో పార్టీ జాతీ య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి ఎన్నో వేల కిలోమీ టర్లు ప్రయాణం చేసి సైద్ధాంతిక వ్యాప్తికి కృషి చేశారని తెలి పారు. తెలుగు రాష్ట్రాలు, ఉమ్మడి మెదక్ జిల్లాతో ఆయన అనుబంధం ప్రత్యేకమైనదిగా పేర్కొన్నారు. చాలా కీలక సందర్భంలో దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి అవసరమైన తరుణంలో ఏచూరి మృతి చెందారన్నారు. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం వరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌లో సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని ఉంచుతారని, ఆ తర్వాత పరిశోధనల నిమిత్తం హాస్పిటల్‌కు అప్పగిస్తారన్నారు. ఏచూ రి మృతికి పార్టీ జిల్లా కమిటీ తరపున సంతాపం ప్రకటి స్తున్నట్లు చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మానిక్, జిల్లా కమిటీ సభ్యులు బి. లక్ష్మీ నర్సింలు, యాదగిరి, నాయకులు అశోక్, శ్రీనివాస్, నాగభూషణం, బాలరాజు, కృష్ణమూర్తి, ఆఫీస్ కార్యదర్శి పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ ఎడ్యుకేషన్‌పై దృష్టి సారించాలి

పోషణ మాస ఉత్సవాల సందర్భంగా సమీక్ష
అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల మెరుగుకు కృషి
జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల సందర్భంగా జరిగిన కన్వర్జెన్సీ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో బిల్డింగులు మరమ్మతులు, ఉంటే అవసరమైన ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో స్థలం ఉన్నచోట్ల పెరటి తోటల పెంపకం పనులు చేపట్టాలన్నారు. గ్రామసభలు , తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల గ్రూపు మీటింగ్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని రాష్ట్రీయ పోషణ మాసం ఉత్సవాలలో పాల్గొనేలా చేయాలన్నారు. పూర్వ ప్రాథమిక విద్య విద్య అంగన్వాడి కేంద్రాలలో చేరిన పిల్లలకు అందేలా చూడాలన్నారు. ప్రతి నెల నాలుగవ శనివారం ఈసీసీఈ డేని నిర్వహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు బాలింతలకు మెనూ ప్రకారం పోషకాహారం అందించడం కోసం ప్రభుత్వం చేపట్టిన పోషకాహార పథకాన్ని సరిగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, సంక్షేమాధికారిణి లలిత కుమారి, డిఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిణి, గాయత్రి దేవి, పిడి మెప్మా గీత, పంచాయతీ రాజ్ అధికారులు, సిడిపిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్-సర్దన బీటీ రోడ్డుపైకి అడవి పందులు ఒక్కసారిగా రావడంతో దిచక్రవాహనంపై వెళ్తున్న యువకుడు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఫరీద్ పూర్ గ్రామానికి చెందిన దాసరి సాయి కిరణ్ (18) మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురువారం రాత్రి సర్దన గ్రామంలోని తమ స్నేహితుడి వద్దకు వెళ్లిన సాయి కిరణ్, గణేష్‌లు ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో సర్దన శివారులోని పంజ్ల బ్రహ్మం పొలం వద్ద అడవి పందులు ఒకేసారి రోడ్డుమీద కు వచ్చాయి. దీంతో ఒక్క సారిగా బ్రేక్ వేయడంతో బైక్‌పై నుంచి కింద పడడంతో సాయి కిరణ్ కు తల వెనుక భాగం, మెడపై బలమైన గాయాలయ్యాయి. కాగా గణేష్ ఎడమ కాలుకు గాయాలయ్యాయి.యువకులు గాయపడిన విషయం వారి కుటుంబ సభ్యులకు తెలవడంతో వెంటనే అక్కడికి చేరుకొని ఇద్దరు యువకులను ఆటోలో మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయికిరణ్ మృతి చెందాడని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర వక్రీకరణ

హిందూ, ముస్లిం పోరాటంలా మార్చడానికి కుట్రలు
మతోన్మాద శక్తుల వక్రీకరణ తిప్పికొట్టండి
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్



నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని.. కానీ మతోన్మాద శక్తులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి.. హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరించేలా కుట్రలు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అన్నారు. సదాశివ పేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభకు ముఖ్య అతిథిగా బీకేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతయ్యతో కలిసి ఆయన పాల్గొని మా ట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎంకు భయపడి విలీన దినోత్సవాన్ని జరపలేదని ఆరోపించారు. కర్ణాటక, మహారాష్ట్రలో అధికారికంగా విలీన దినోత్సవం జరుపుతున్న ప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు జరపడం లేదన్నారు. మత చాందసవాద కుట్రలను తిప్పికొడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. తెలం గాణ చరిత్రకు సంబంధం లేని కొంతమంది మత చాందస వాదులు తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగుల ను పూస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. నాడు సీపీఐ పార్టీ గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేసి భూస్వా మ్య వ్యతిరేక పోరాటాన్ని నిర్మించిందన్నారు. తెలంగాణలో లౌకిక ప్రజాస్వామ్యం కొరకు ప్రతి ఒక్కరు ముందుకు నడవా ల్సిన అవసరముందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రాంతయ్య, సీపీఐ కార్య వర్గ సభ్యుడు ప్రకాష్ రావ్, నాయకులు షఫీ అహ్మద్, తాజోద్దీన్, రహేమాన్, వినోద, బుజ్జమ్మ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, ముస్తఫా, సాదిక్ అలీ, పాడి రైతుసంఘం ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, పెంటయ్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో రక్తదానం



నవతెలంగాణ-సంగారెడ్డి : అత్యవసర సమయంలో రక్తదానం చేసి సంగారెడ్డికి చెందిన జర్నలిస్ట్ హరీష్, ఇందూరి పాండులు మానవ త్వం చాటుకున్నారు. రంగారెడ్డి జిల్లా మోమిన్‌పేటకి చెందిన ఓ యువతి అనారోగ్యంతో సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నది. ఆమెకు రక్తం తక్కువ ఉన్నందున అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు తెలిపారు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులు సంగారెడ్డి బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణను సంప్రదించగా.. ఆయన వెంటనే జర్నలిస్ట్ హరీష్, యువకుడు ఇందూరి పాండుని రక్త దానం చేయాలని విజ్ఞప్తి చేశారు. దాంతో వారు వెంటనే స్పందించి సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రికి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ.. బీపీ, షుగర్, అనారోగ్య సమస్యలు లేని 18 నుంచి 60 ఏండ్ల వయస్సున్న వారు ఎవరైనా రక్త దానం చేయడానికి అర్హులన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందు తున్న వారికి రక్త దానం చేయడం ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. జర్నలిస్ట్ హరీష్ 8వ సారి, ఇందూరి పాండు 6వ సారి రక్త దానం చేయడం అభినందనీయమన్నారు. రక్త దానం చేసి ప్రాణ దాతగా నిలిచినా జర్నలిస్ట్ హరీష్, యువకుడు ఇందూరి పాండుకి బాధితురాలి కుటుంబ సభ్యులు శ్రీకాంత్, శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

పత్తిలో అంతరపంటగా గంజాయి సాగు



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ గ్రామ శివారులో అశోక్ అనే రైతు పత్తి పొలంలో అంతరపంట సాగుచేసిన గంజాయి మొక్కలను ఎక్సైజ్ ఎన్ఫోర్మెన్స్ బృందం శుక్రవా రం గుర్తించింది. ఎక్సైజ్ ఎన్ఫోర్మెంట్ సీఐలు గాంధీ నాయక్, చంద్రశేఖర్లు అధికారుల బృందంతో కలిసి దాడి చేసి.. 158 గంజాయి మొక్కలు గుర్తించారు. అనంతరం ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 100 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

భవిష్యత్ నిర్మాణంలో టీచర్లదే కీలక పాత్ర

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజ నర్సింహ అన్నారు. అందోల్‌లోని లక్ష్మీదేవి ఫంక్షన్ హాలులో ఎంఈఓ బండి కృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్స వానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులపై గురుతరమైన బాధ్యత ఉంటుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలను తన పిల్లలుగా భావించాల న్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు రూ.కోటి వరకు సీఎస్ఆర్ నిధులను కేటాయి స్తున్నా మ న్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఐదు డీఏలలో కనీసం మూడు డీఏలైనా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం దృష్టికి తీసుకువెళతానన్నారు. పాత పెన్షన్ స్కీం అమలు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్న కాలంలో జేఎన్‌టీయు, పాలిటెక్నిక్‌కళాశాలలు, పీజీ కళాశాలలను తీసుకువచ్చానని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా నర్సింగ్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేయిం చానని తెలిపారు. ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డు ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో సేవలు లభిం చేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏల అమలు విషయంలో చొరవ చూపాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మంత్రి సహకరం చాలా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాండు, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, ఇంచార్జి తహసీల్దారు మధుకర్‌రెడ్డి, పీఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆకుల.మాణయ్య, జిల్లా నాయకులు సాబేర్ అలీ, మదన్‌మోహన్, నరోత్తం, రాజమల్లు, సుభాష్, జి.అనీల్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి కామ్రేడ్ సీతారాం ఏచూరి

ఉమ్మడి మెదక్ జిల్లా నవతెలంగాణ మేనేజర్ రేవంత్ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

బహుముఖ ప్రజ్ఞాశాలి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని ఉమ్మడి మెదక్ జిల్లా నవతెలంగాణ మేనేజర్ ఎం.రేవంత్ కుమార్ అన్నారు. నవతెలంగాణ ప్రాంతీయ కార్యాలయంలో సీపీఐ(ఎం) ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి శుక్రవారం పూలమాలలేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నిలిచిన మహోన్నత నేత ఏచూరి అని కొనియాడారు. పీడత ప్రజల కోసం పార్లమెంటులో.. పార్లమెంట్ బయట ఎంతగానో కృషి చేశారన్నారు. ఉపాధి హామీ, సమాచార హక్కు, అటవీ హక్కు చట్టాలాంటివి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా నిలబడి కలబడ్డారన్నారు. విద్యార్థి నాయకునిగా జేఎన్‌యూలో మూడుసార్లు అధ్యక్షుడిగా గెలిచారని గుర్తు చేశారు. సీతారాం ఏచూరి ప్రసంగం, విశ్లేషణ, తమకు ఎంతగానో స్ఫూర్తిని ఇచ్చాయన్నారు. ఆయన నడిచిన బాటలో ప్రయాణించడమే ఆయనికిచ్చే నిజమైన నివాళి అన్నారు. సమాజ మార్పుకోసం పత్రిక రంగం తన వంతుగా కృషి చేస్తున్న దన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్టాఫర్ కృష్ణ, డెస్క్ ఇంచార్జ్ అనిల్, సబ్‌ఎడిటర్‌లు దస్తగిరి, అంజమ్మ, అకౌంటెంట్ రజిత, ఏడీవీటీ ఇంచార్జ్ లు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సంగారెడ్డి రిపోర్టర్ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

పరిశ్రమల యాజమాన్యాలు జిల్లా అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులివ్వాలి

- విద్య, వైద్య, సామాజిక అవసరాలకు సీఎస్ఆర్ నిధులు కేటాయించాలి
- సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయాలి
- జిల్లా అధికారులు పరిశ్రమల యాజమాన్యాలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా అభివృద్ధికి జిల్లాలోని పరిశ్రమలు సీఎస్ఆర్ నిధులు విధిగా అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి జిల్లాలోని భారీ, మధ్య తరహా, చిన్న పరిశ్రమల ప్రతినిధులు యాజమాన్యాలతో సీఎస్ఆర్ నిధుల కేటాయింపుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. అన్ని పరిశ్రమలు రెండు శాతం సీఎస్ఆర్ నిధులు వెంటనే అందజేయాలని యాజమాన్యాలకు సూచించారు. గతంలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులను వెంటనే పూర్తి అయ్యేలా కంపెనీల ప్రతినిధులు చొరవ చూపాలన్నారు. సీఎస్ఆర్ నిధులతో జిల్లాలో విద్య, వైద్య సామాజిక రంగాలలో మౌలిక వసతుల మెరుగు పర్చేందుకు నిధులు కేటాయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, పరిశ్రమల శాఖ అధికారులు, విద్యాశాఖ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలు ప్రతినిధులు, పాల్గొన్నారు.

మానవ జీవితంలో భాగమవుతున్న రోబోలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇళ్ల పరిశుభ్రత నుంచి రిసెప్షనిస్టులు, వెయిటర్లగా పనిచేస్తున్న సామాజిక రోబోల వరకు మానవ జీవితంలో రోబోట్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రాముఖ్యత పెరుగుతోందని, ఒకరకంగా రోబోట్లు మానవ జీవితంలో భాగమవుతున్నాయని ఐఐటీ హైదరాబాద్‌లోని కృత్రిమ మేథ (ఏఐ) విభాగానికి చెందిన డాక్టర్ రేఖా రాజా అన్నారు. గణితం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 12-13 తేదీల్లో 'రోబోట్ ఆపరేటింగ్ సిస్టమ్' (ఆర్ వోఎస్)పై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ చర్చాగోష్టిలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సెమినార్‌లో రోబోటిక్స్ పరిచయం, ఆర్ వోఎస్ ప్రాథమిక సూత్రాలు, సిమ్యులేషన్ (అనుకరణ), విజువలైజేషన్, రోబోట్ ప్రోగ్రామింగ్ వంటి కీలక అంశాలపై బీటెక్ రోబోటిక్స్ అండ్ ఏఐ విద్యార్థులకు అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేఖ మాట్లాడుతూ.. రోజువారీ జీవితంలో భాగమవుతున్న రోబోట్లు మనం మాట్లాడే భాషను అర్థం చేసుకోవడం, వాటికి అమర్చిన సెన్సార్లు, కెమెరాల ద్వారా సజావుగా ప్రతిస్పందించడం అవసరమని చెప్పారు. ఈ ప్రక్రియ ఆర్‌వోఎస్ ద్వారా ప్రారంభించారని, వాటిని ఈ సెమినార్ ద్వారా విద్యార్థులు అనుభవ పూర్వకంగా అనగతం చేసుకుని, ఈ అధునాతన వ్యవస్థను ఉపయోగించి రోబోలను అదుపు చేయగలరన్నారు. నెదర్లాండ్స్‌లోని వాగెనింగిన్ విశ్వ విద్యాలయానికి చెందిన అక్షయ్ కుమార్ బురుసా, ముఖ్యంగా వ్యవసాయంలో రోబోటిక్స్ వినియోగిస్తున్న తీరును వివరించారు. వ్యవసా యంలో తరచుగా కనిపించే సంక్లిష్టమైన, నిర్మాణాత్మకమైన వాతావరణాలను నిర్వహించగల సామర్థ్యం గల రోబోట్లను అభివృద్ధి చేయడానికి ఆర్ వోఎస్ ఎలా ఉపయోగిస్తున్నారనే దానిపై పలు అంతర్గత విషయాలను ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. సీతారామయ్య అతిథులను స్వాగతించి సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు ప్రొఫెసర్ సి.శ్రీనివాస్, ప్రొఫెసర్ సి.ఈశ్వరయ్యల మార్గదర్శనంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవ ఈ రెండు రోజుల జాతీయ సెమినార్ ను సమన్వయం చేశారు. బీటెక్ రోబోటిక్స్ అండ్ ఏఐ విద్యార్థులతో పాటు రోబోటిక్స్ పట్ల ఆసక్తి ఉన్న ఇతర విద్యార్థులు కూడా ఈ చర్చాగోష్టిలో పాల్గొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో



నవ తెలంగాణ- రాయపోల్

విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి సరైన బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని సమయాన్ని కనుకూలంగా బస్సు సౌకర్యం కల్పించాలని రోడ్డుపై బైఠాయించి రాస్తారోక నిర్వహించారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గుర్రాలసోప వద్ద తమ గ్రామాల నుంచి బస్సు రావడం లేదని విద్యార్థులు ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాకు తాజా మాజీ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వచ్చే చేగుంట బస్సు గొల్లపల్లి, సయ్యద్ నగర్, రామారం గ్రామాల నుంచి రాకపోవడంతో విద్యార్థులు కళాశాలకి వెళ్లడానికి ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు కిలోమీటర్ల దూరం బస్ కోసం నడవాల్సి వస్తుందన్నారు. మరి కొంతమంది విద్యార్థులు సరైన బస్సు సౌకర్యం లేక చదువు మానేస్తున్నారని, గతంలోనే పలుమార్లు విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఆర్టీసీ అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన గాని సమస్య పరిష్కారం కావడం లేదని గొప్పలు మాట్లాడే రేవంత్ రెడ్డి కనీసం విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా సంఘటన స్థలానికి రాయపోల్ ఎస్సై రఘుపతి చేరుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ తో మాట్లాడి విద్యార్థులకు రెండు రోజులలో బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ స్మశాన వాటిక స్థల కబ్జాను అడ్డుకున్న పట్టణవాసులు

భూ వివాదంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ విమర్శలు
స్థల వివాదంపై పోటాపోటీగా నిరసనలు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో గల పిట్టల లచ్చి గోరి స్మశాన వాటిక స్థలాన్ని కొందరు చదును చేయడంతో విషయం తెలుసుకున్న పట్టణవాసులు అడ్డుకున్నారు. తూప్రాన్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి, మున్సిపల్ కార్యాలయానికి మధ్యన గల పిట్టల లచ్చి గోరి స్థలాన్ని గతంలో తూప్రాన్‌కు చెందిన రెండు వర్గాల (పద్మశాలీలు, గౌడ కులస్తులు) స్మశాన వాటికగా వాడుకునేవారు. సుమారు 50 సంవత్సరాల క్రితం స్మశాన స్థలంగా ఉండేది. తూప్రాన్ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందడంతో శవాలను పాతి పెట్టడం మానేయడంతో ఆ స్థలం ఖాళీగా ఉండేది. గతంలో 20 సంవత్సరాల క్రితం ఆ స్థలాన్ని ఒక వర్గం వారు విక్రయించే ప్రయత్నాలు చేయగా, గ్రామస్తులు అడ్డుకోవడంతో ఆ స్థలాన్ని వాడకంలోకి రాని స్మశాన వాటికగా ఉన్నది. గత పాలకులు దానిని ఖాళీ స్థలంగా ఉంచారని ఒక వర్గం వారు అమ్ముకునే ప్రయత్నాలు చేసినా గ్రామస్తులు అడ్డుకోవడంతో అన్ని వర్గాల ప్రజలు సమావేశమై మున్సిపాలిటీకి చెందిన స్థలంగా నిర్ణయించారు. శుక్రవారం ఉదయం కొందరు గ్రామస్తులు జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో స్థలాన్ని చదును చేయడంతో పాటు అక్కడ ఉన్న చెత్తను తొలగిస్తున్న క్రమంలో గ్రామస్తులు దానిని అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఖాళీగా ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని అమ్ముకునే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం జోరుగా జరగడంతో ప్రజలు ఒక్క సారిగా గుమగుడి అడ్డుకున్నారు. విషయం తెలిసిన పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పంపించి వేశారు. పురపాలక సంఘంకు చెందిన విఆర్వో పోచయ్య స్థలాన్ని సందర్శించి, ఏమైనా ఆక్షేపణలు ఉంటే మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆ స్థలంలో ఒక వ్యక్తి ఏర్పాటు చేసిన రేకుల షెడ్డును తొలగించాలని తీవ్రమైన వాదోపవాదనలు జరిగాయి. దీనితో పోలీసులు అడ్డుకొని మున్సిపల్ వారికి, పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని సూచించారు. తాము స్థల రికార్డులను పరిశీలించి మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం పరిశీలించి, చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక హమాలి కూలి ఆత్మహత్య



నవతెలంగాణ-దుబ్బాక

ఆర్థిక ఇబ్బందులు తాళలేక హమాలి కూలి ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్కంటి నరేష్ (37) హమాలి కూలిగా పని చేస్తున్నాడు. కుటుంబ అవసరాలు.. ఆరోగ్యం బాగు కోసం పలువురి వద్ద అప్పులు చేశాడు. పాత ఇంటిని, బైకును అమ్మగా వచ్చిన డబ్బులతో కొంత మేరకు అప్పులు తీర్చాడు. అయినా మరిన్ని అప్పులు ఉండడంతో వారి వేధింపులు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో తన భార్య వనజతో తరచూ బాధపడుతూ చనిపోవడమే నయమని అంటూ ఉండేవాడు. ఈ నెల 12వ తేది అర్ధరాత్రి 12 గంటలకు తాను ఉంటున్న గదిలో ఫ్యాన్ కొండీకి నైలాన్ తాడుతో ఉరేసుకొని విగత జీవిగా కనిపించాడు. మృతుడి భార్య వనజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తిమ్మాపూర్లో ఖాళీ బిందెలతో మహిళలు ధర్నా

- త్రాగు నీటి సమస్య పరిష్కరించాలి
- పాడైనా మోటార్లు బాగు చేయించాలి
- పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు ఆందోళన
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్





నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలో తిమ్మాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట మహిళలు శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న పలు సమస్య ను సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించాలని తిమ్మాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా త్రాగు నీరు, వీధి దీపాలు వెలగడం లేదని పంచాయతీ కార్యదర్శికి సమస్యను వివరించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలన అని గొప్పలు చెబుతున్నా, అధికారుల పని తీరు అధ్వాన్నంగా మారిందని ఆరోపించారు. ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ నీరు అందించాలని, వెలగని వీధి లైట్లకు మరమ్మత్తులు చేయించాలని, పాడైనా మోటార్లు బాగు చేయించాలని గ్రాగ్రామస్తులు డిమాండ్ చేశారు. అర కోర ట్యాంకర్లతో కాలనీ వాసులకు నీరు సరఫరా చేస్తున్నా అవి కాలనీవాసు లకు ఏ మాత్రం సరిపోవడం లేదని, వెంటనే ట్యాంకర్ల సంఖ్య పెంచాలని మహిళలు కోరారు. సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సెక్రటరీపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉన్నాతాధికారులను ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఎస్సీ కాలనీ వాసులు ఉన్నారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-చేగుంట

చేగుంట ఉమ్మడి మండలం పోతాన్ పల్లి గ్రామానికి చెందిన అరికెల బిక్షపతి (46) గత కొన్ని రోజుల నుంచి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నాడు. త్రాగుడు అలవాటు చేసుకుని తరచూ భార్య పోచమ్మతో గొడవ పడేవాడు. జీవితంపై విరక్తి చెంది శుక్రవారం తెల్లవారుజామున ఇంటి ప్రక్కన గల వేపచెట్టు కొమ్మకు ప్లాస్టిక్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చైతన్య రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసపత్రికి తరలించారు.

నిమ్జ్ రైతుల సమ్మతి పత్రాలు స్వీకరణ



నవతెలంగాణ-న్యాల్‌కల్

నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిమ్జ్ భూములకు సంబంధించి రైతుల నుంచి సమ్మతి పత్రాలు స్వీకరణ క్యాంపును రేజింతల్ గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. రైతులు భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. రేజింతల్ గ్రామంలో పట్టా, సీలింగ్‌కు సంబంధించి 1700 ఎకరాలు ఉన్నాయన్నారు. కాగా ఎకరానికి 15 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు తెలిపారు. కాగా ఈ క్యాంపులో 40 మంది రైతులు 70 ఎకరాలకు చెందిన సమ్మతి పత్రాలు అందజేశారన్నారు. నష్ట పరిహారం కోసం రైతుల భూ పత్రాలు స్వీకరించామన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా భూ సేకరణ చేస్తామన్నారు. మృతి చెందిన పట్టాదారులకు వారి వారసులకు పరిహారం ఇచ్చేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ డిప్యూటీ తహసీల్దార్ జనార్ధన్, గ్రామ నాయకులు నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, మల్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విట్టల్, భూ బాధిత రైతులు ఉన్నారు.

ప్రణాళికాబద్ధంగా డివిజన్ల అభివృద్ధి



నవతెలంగాణ-పటాన్‌చెరు

జీహెచ్ఎంసీ పరిధిలోని డివిజన్లను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్, శిశుమందిర్ కాలనీలలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన రహదారుల పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీల్లో రహదారులు, అంతర్గత డ్రైనేజీల నిర్మాణ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, అజ్మత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

32.595 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట సమీపంలో గల స్టార్ లైట్ హోటల్ వద్ద అనుమానాస్పద వ్యక్తుల వద్ద 16 ప్యాకెట్లలో 32.595 కిలోల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్న సమయంలో హైదరాబాదు-ముంబై నేషనల్ హైవే 65 బైపాస్ రోడ్డు స్టార్ లైట్ హోటల్ వద్ద ఇద్దరు అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తులను పోలీసులు తనిఖీ చేశారు. వారి వద్ద మూడు బ్యాగుల్లో 16 ప్యాకెట్లలో 32.595 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. దాంతో ఏ వన్ నేరస్తుడైన ఒరిస్సాకు చెందిన ప్రతాప్ స్వైన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం రోజున అతడిని జ్యూడిషల్ రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. మిగతా ఇద్దరు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సదాశివపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్ తెలిపారు.

గ్రామాల్లో ఓటర్ లిస్ట్‌ల జాబితాలను ప్రచురించాం



నవతెలంగాణ-జహీరాబాద్

ఓటర్ లిస్టులలో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవాలని ఎంపీడీవో వెంకట్‌రెడ్డి సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం మండలంలోని అన్నీ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ఓటర్ లిస్టులు ప్రచురించామన్నారు. శనివారం నుండి వారం రోజులపాటు అభ్యంతరాలు స్వీకరించి, వాటిని పరిష్కరించి తుది ఓటర్ లిస్టులను 21 -9-2024 నాడు ప్రచురిస్తామన్నారు. ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతీ ఒక్కరు జాబితాలను పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గుంజేటి గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు లక్షా అరవై వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్, శీను పటేల్, అశోక్, ప్రభాకర్, రాజు పటేల్ తదితరులున్నారు.

వినాయక మండపంలో సాగర్ శెట్కార్ పూజలు



నవతెలంగాణ-మనూర్

మండలంలోని అతిమ్యాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్ శెట్కార్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఆయన్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, రాజు, పీర్ రెడ్డి దత్తు తదితరులు ఉన్నారు.

డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రకటన

నవతెలంగాణ-న్యాల్‌కల్

అన్ని పంచాయతీలో ఓటర్ల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను పంచాయతీ కార్యాలయా ఎదుట అతికించినట్టు ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు. ప్రజలు అభ్యంతరాల స్వీకరణ ఇవ్వవచ్చన్నారు. శుక్రవారం రోజున చాల్కి, రాఘవపూర్ పంచాయతీలను పరిశీలించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-మనూర్

ప్రతీ ఒక్కరు ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోసపల్లి పంచాయతీ కార్యదర్శి బాలు సూచించారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దోసపల్లిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లో నీరు నిల్వ ఉంచకూడదన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట అంగన్వాడీ టీచర్ డాకమ్మా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నెమలికొండ వేణుమాధవ్



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్‌కాలనీ శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెమలికొండ వేణుమాధవ్ పాల్గొన్నారు. అంతకుముందు మండపంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుండు రవి, బెస్త రాము, బిక్షపతి,కొత్త రమేష్,ఆత్మకూరు రమేష్, పవన్, బబ్లు, మహేష్,సాగర్,ఓంకార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఆందోళన చెందొద్దు



నవతెలంగాణ-పుల్కల్

అర్హులైన ప్రతీ రైతుకు రెండులక్షల లోపు రుణమాఫీ అవుతుందని.. రైతులెవరూ అధైర్యపడొద్దని కాంగ్రెస్ పార్టీ చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర పార్టీ వాళ్లు రైతురుణ మాఫీపై లేనిపోని ఆరోపణలు చేసి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారన్నారు. ఇది సరికాదన్నారు. అలాగే మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు.



అరికపూడి గాంధీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బృందంపై దాడులు చేయడం హేయనీయమన్నారు. చవకబారు రాజకీయాలతో అరికపూడి గాంధీ శ్రేణులు బీఆర్ఎస్ నేతలపై బురద జల్లాలని దాడులకు దిగడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, నాయకులు నరేందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు బాలు,గణేష్, మిట్టు, సురేష్, మహేష్, జీతూ, శ్రీకాంత్, ప్రణీత్, హామర్ సింగ్, మధు గౌడ్, ఆదర్శ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

దివికెగిసిన అరుణతార సీతారాం ఏచూరికి లాల్‌సలాం











నవతెలంగాణ-పటాన్‌చెరు, సదాశివపేట

దివికేగిన అరుణతార సీతారాం ఏచూరికి లాల్‌సలాం అని శాండ్విక్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు పి.పాండురంగారెడ్డి, సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. పటాన్‌చెరులో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో, సదాశివపేటలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పీడిత ప్రజల ప్రియతమ నేత, సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏచూరి మరణం కార్మికలోకానికి, లౌకికవాదానికి, భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. 72 ఏండ్ల ఆయన జీవితకాలంలో విద్యార్థి దశనుంచి మొదలు 52ఏండ్లపాటు ఆయన ప్రజా, ఉద్యమ, రాజకీయ ప్రస్తానంలోనే ఉన్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, కార్మిక, కర్షక, ప్రజా పోరాటాలకు మద్దతుగా పార్లమెంట్ లోను బయటా తన గళాన్ని వినిపించిన విప్లవ యోధుడన్నారు. ఆయన రాజకీయ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరులో శాండ్విక్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎమ్. మనోహర్, వైస్ ప్రెసిడెంట్ ఎ వీరరావు, జాయింట్ సెక్రటరీ సదాశివరెడ్డి, ట్రెజరర్ హెచ్. వెంకట్రావు, కమిటీ సభ్యులు, కార్మికులు, సదాశివపేటలో సీపీఐ(ఎం) నాయకులు టీ భూషణం, ఏసబ్, టీ మల్లేశం, శ్రీనివాస్ తిరుపతి, ఎన్ శ్రీనివాస్,పాపయ్య, నర్సింలుగౌడ్,ఆనంద్‌తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి తన జీవితకాలం ప్రజా ఉద్యమలకు అంకితమై పనిచేసారన్నారు. విద్యార్థి దశనుండి తుదివరకు పీడిత వర్గాల అభివృద్ధి కోసం సామాజిక సమస్యల పరిష్కారం కోసం పోరాడిన మహా నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి. అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శివకుమార్, మహేష్ నాయకులు దత్తు, శేఖర్, నర్సిములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ఐబీ నుంచి కొత్త బస్టాండ్ వరకు సీతారాం ఏచూరి చిత్రపటంతో ఎస్ఎఫ్ఐ నాయకులు ర్యాలీ నిర్వహించి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. ఉద్యమాల గడ్డ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అనేకసార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్సలర్ ఇందిరాగాంధీని తన పదవికి రాజీనామా చేయించిన నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు,శ్రీను, అక్షయ్, కుమార్ , విక్టోరియా, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేటలో సీతారం చిత్రపటానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ ఆందోల్ డివిజన్ కన్వీనర్ డి. విద్యాసాగర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే యూనివర్సిటీ అధ్యక్షుడిగా ఉద్యమాలు చేసి దేశ రాజకీయాల్లో అరుదైన చరిత్ర సృష్టించాడన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్ : శివంపేట గ్రామ శివారులోని చార్మినార్ బేవరేజ్ బీరు పరిశ్రమలో సీతారాం ఏచూరి చిత్రపటానికి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి హాజరై.. ఏచూరి సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న రావు, యూనియన్ నాయకులు నాగభూషణం, సత్యనారాయణ, శ్రీనివాస్,విట్టల్, లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్,కార్మికులు పాల్గొన్నారు.

కంది : మండలంలోని ఎద్దు మైలారం గ్రామ శివారులో గల ఓడీఎఫ్ పరిశ్రమలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సంగర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఆయన బడుగు బలహీన వర్గాల, కార్మిక, కర్షక, విద్యార్థి సమస్యలపైన నిరంతరం పోరాటాలు చేసేవారని గుర్తు చేశారు. 1974లో ఎస్ఎఫ్ఐలో సభ్యుడిగా చేరి మూడు సార్లు జేఎన్‌యూ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాంన్నారు. 1978 లో ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శిగా ఎన్నియ్యారని చెప్పారు. 1984లోసీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికై, 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు.1992 నుంచి ఇప్పటివరకు అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి ఓఎఫ్సీఐఈయూ యూనియన్ అధ్యక్షత వహించగా అన్ని యూనియన్లు అసోసియేషన్లు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), సీఐటీయూ, ప్రజా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళ్లు..





పారిశ్రామికవాడల్లో షీ-షటిల్ బస్సులు

- మహిళల రక్షణ కోసం 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్' ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం
- ప్రారంభించిన ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

పారిశ్రామికవాడల్లో మహిళల సురక్షిత ప్రయాణానికి 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్' ఆధ్వర్యంలో షీ-షటిల్ బస్సులను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని పారిశ్రామికవాడల్లో విధులు నిర్వహిస్తున్న మహిళల భద్రత, సురక్షిత ప్రయాణానికి 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్' ఆధ్వర్యంలో న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో సుమారు 34 లక్షల ఖర్చుతో నూతన 'షీ-షటిల్' బస్సును ప్రారంభించినట్టు చెప్పారు. సంగారెడ్డి జిల్లాలో ప్రజల, పరిశ్రమల భద్రత, ట్రాఫిక్ సమస్య, మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్'ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంస్థ పోలీసు, ఫార్మా కంపెనీల అనుసంధానంతో నడుస్తుందన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ మహిళల సురక్షిత ప్రయాణానికి ప్రత్యేక బస్సు సౌకర్యం కావాలని, ఈ బస్సును ప్రారంభించినట్టు చెప్పారు. గాగిల్లాపూర్ నుంచి జిన్నారం రూట్లో ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఈ బస్సు నడుస్తుందన్నారు. ఆ రూట్‌లో ప్రయాణించే మహిళలు, స్కూల్ పిల్లలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ బస్సు జీపీఎస్‌కి అనుసంధానమై ఉంటుందని, దీని ద్వారా షి సేఫ్ యాప్‌ను ఉపయోగించి ఈ బస్సు ఏ సమయానికి ఎక్కడ వుందో అనే సమాచారం సులువుగా తెలుసుకోవచ్చు అన్నారు. మహిళలు షి సేఫ్ యాప్‌ను తప్పకుండా డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ బస్సులో మహిళల భద్రతకు మహిళా పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ ఎస్-ఎస్ఎస్‌సి సైట్ ద్వారా జిల్లాలో ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి 'ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్' పేరుతో బైక్స్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. ఈ టి-షటిల్ బస్సు ఓపెనింగ్ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్‌సి వైస్ చైర్మెన్ అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఎస్ఎస్ఎస్‌సి మేనేజ్మెంట్ మెంబర్స్,న్యూల్యాండ్ కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ రవి, శారద కంపెనీ సెక్రెటరీ, పి. అశోక్, రాము రామకృష్ణ, డివి.రెడ్డి, శ్రీధర్ నాయక్, భాస్కర్ న్యూలాండ్ అడ్మిన్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో డీఎల్‌పీఓ ఆకస్మిక సందర్శన

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మెటల్‌కుంట, బసంతపూర్, కల్‌బేమల్ గ్రామపంచా యతీలను డీఎల్పీఓ అమృత శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పారిశుధ్యం లోపించకుండా పంచాయతీ సెక్రెటరీలు చూడాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేష్, పంచాయతీ సెక్రెటరీలు జైసింగ్, లక్ష్మి తదితరులున్నారు.

జాతీయ లోక్ అదాలత్ కోసం సమన్వయ సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర ఆదేశాలతో మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి. సునీత రవీంద్ర రెడ్డి అధ్యక్షతన జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో బ్యాంకుటీ ఇన్సూరెన్సు, చిట్‌ఫండ్స్ అధికారులతో ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సునీత రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు మొండి బకాయిలు, చిట్‌ఫండ్ ఎంవీఓపి కేసులు రాజీపడే అన్ని కేసులను త్వరితంగా పరిష్కారం అయ్యే విదంగా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిస్కరించేలా కృషి చేయాలన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సునీత రవీంద్ర రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్, బ్యాంకుటీ ఇన్సూరెన్సు, చిట్ ఫండ్స్ అధికారులు క్లైమేట్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లను పరిశీలించిన మాజీ మంత్రి



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని శేకపూర్‌లో హజరత్ షేక్ శహబొద్దీన్ 674వ జాతర నేపథ్యంలో.. మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డా.చంద్రశేఖర్ తమ బృందంతో కలిసి చోటేపిరా నుంచి అనేగుంట చౌరస్తా వరకు పూర్తిస్థాయిలో గుంతలపడిన రోడ్డును శుక్రవారం పరిశీలించారు. ఉర్స్‌కు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు, ఉర్స్ కమిటీ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. అనంతరం హజరత్ షేక్ శహబుద్దీన్ దర్గాను దర్శించుకున్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్-ఉన్-నబి పర్వదినం ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ చష్మోద్దీన్, తాజా మాజీ ఎంపిటీసి నారాయణ్ గౌడ్, మొహమ్మద్ అరిఫ్ అలీ, షేక్ అలీ, జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, న్యాల్కల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉగ్గేల్లి రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చింత సాయినాథ్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో గల 19వ వార్డులో మహవీర్ యూత్ వినాయక, శక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్ పాల్గొన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించినటుట చింత సాయినాథ్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో తిరుమల సురేష్, ప్రవీణ్ యాదవ్, తిరుమల రిషిక్, అభిషేక్, మహేష్, బన్నీ, మణికంఠ, సిద్దు, బజరంగ్, పవన్, సాయిరాం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన చెక్కులు ఇవ్వాలని తహసీల్దార్‌కి వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ, మండల పరిధిలో మంజూరైనా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు లబ్దిదారులకు ఇవ్వాలని కోరుతూ జన జాగృతి సేన ఆధ్వర్యంలో సంగారెడ్డి తహసీల్దార్ దేవదాస్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరై నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. దాంతో 180 మంది లబ్ధిదారులు ప్రతీరోజు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి విసిగి పోతున్నారన్నారు. రాజకీయ పలుకుబడి ఉన్న కొందరికి చెక్కులు ఇస్తున్నారు కానీ పేదలకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి పేదలకు చెక్కులు పంపిణీ చేసి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సాయి కుమార్, అబ్దుల్ ఖలీం, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్











నవతెలంగాణ-జహీరాబాద్

ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిల అరెస్టులను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్‌కు పిలుపునివ్వగా..జహీరాబాద్ పట్టణంలో రాత్రినుండేపోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, కలీం, బిఆర్ ఎస్వి రాకేష్ , ఫయాజ్,నరేష్ రెడ్డి, మధు తదితర నాయకు లను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించా రు.ఈ సందర్భంగా నామా రవి కిరణ్ మాట్లాడుతూ.. అభి వృద్ధిపై దృష్టి పెట్టని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులపై దృష్టి సారించిందన్నారు. ఈ అరెస్టులకు భయపడేది లేదన్నారు.

గుమ్మడిదల : ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌కు తరులుతుంటే గుమ్మడిదల పోలీస్‌స్టేషన్ పరిధిలో వారిని అదుపులోకి తీసుకొని ముందస్తు అరెస్టులు చేశారు. రెండు గంటల తర్వాత వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన రెడ్డి మాట్లాడుతూ.. కౌశిక్‌రెడ్డి ఇంటిపై శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దౌర్జన్యంగా రాళ్లతో దాడిచేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మానవ హక్కులకు కాలరాస్తూ.. రౌడీల రాజ్యంలా వ్యవరిస్తున్నదని ఆరోపించారు. అరెస్టయిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, చిల్ల మల్లన్న, మండల అధ్యక్షులు ఆంజనేయులు, కౌన్సిలర్లు వీరేశం,ఆకుల శివ, ఇంద్రమోహన్‌గౌడ్, సాతాని శ్రీశైలం,మైనారిటీ నాయకులు నాసిర్ తదితరులు ఉన్నారు.

ఝరాసంగం : ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిలపై జరిగిన దాడికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్‌కు వెళ్లకుండా.. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం, వివిధ గ్రామాల అధ్యక్షులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, నాగన్నమాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,వెంకట్ రెడ్డి, బస్వరజ్,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ, వీరన్న, విజయ్ పాటిల్, పరమేష్ పాటిల్, సంగమేశ్,రాజుతదితరులు ఉన్నారు. వారందరిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కోహిర్ : ఛలో హైదరాబాద్‌కు వెళ్లకుండా బీఆర్ఎస్ కోహిర్ పట్టణ అధ్యక్షులు ఇఫ్తేకార్, సీనియర్ నాయకులు ఎంఎ కలిం, పోతురాజు సందీప్, మేతరి సందీప్, నగరిగారి దినకర్, చిన్న తదితరులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశాసి.. స్టేషన్‌కు తరలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 14 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

అంగన్వాడీలో పోషక మాసం నిర్వహణ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించామని అంగన్వాడీ టీచర్ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి నార్సింగి గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగభూషణం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగభూషణం, నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో సెప్టెంబర్ నెలలో పోషణ మాసం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాల బాలికలకు పోషక విలువల ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, తల్లులు సరైన పౌష్టికాహారం కోసం చిరుధాన్యాలు, ఆకు కూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. తల్లి పాల విశిష్టత గురించి, బిడ్డ పెరుగుదల కుంటు పడితే కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగరాణి, సునీత, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాల బాలికలు పాల్గొన్నారు.

డ్రైడేలో భాగంగా ఫ్రైడే అవగాహన



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి నీలిమ అన్నారు. మండల కేంద్రంలోని దుర్గామాత కాలనీలో ప్రత్యేక అధికారి నీలిమ, ఎంపీడీవో దామోదర్ వీధి వీధి తిరిగారు, సీజనల్ వ్యాధుల పట్ల ఆకస్మిక తనిఖీ చేశారు. విధులలో మురికి కాలువలను పరిసరాలను పరిశీలించి ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ దోమల నివారణకు చేపడుతున్న యాంటీ లార్వల్ ఆపరేషన్లను పగడ్బందీగా అమలు చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా మందుల పిచికారి చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను రక్షించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, అధికారి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని సూచించారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినుబండరాలను తినకూడదని తెలిపారు. తాజాగా వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి



నవతెలంగాణ-నర్సాపూర్

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో సీపీఐ(ఎం) నాయకులు సీతారాం ఏచూరి ఫోటోకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, నాయకులు భూషణం, నర్సింలు, శేఖర్, చంద్రయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

ఏచూరికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విప్లవ జోహార్లు

- సీతారాం ఏచూరి బాటలో ఎస్ఎఫ్ఐ
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి మృతి పట్ల ఎస్ఎఫ్ఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో చేరారన్నారు. ఢిల్లీలోని జేఎన్‌యూలో మూడు సార్లు జేఎన్‌యూ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని తెలిపారు. సీతారాం ఏచూరి బాటలో నడుస్తామని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్టీ హాస్టల్లో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా టౌన్ కార్యదర్శి అజయ్, ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు సంపత్, అభినయ్, నితిన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

15న పీసీసీ పదవీ బాధ్యతల స్వీకరణ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్



నవతెలంగాణ- కౌల్దారం

ఇటీవల నూతన పీసీసీ అధ్యక్షులుగా నియామకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఈ నెల 15న హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారు మల్లేశం గౌడ్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డిలఆదేశాల మేరకు ఈ నెల15న కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, దేవన్నగారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధియే తమ లక్ష్యం

ఎమ్మెల్యే రోహిత్ రావు

నవతెలంగాణ-చిన్న శంకరంపేట

తమ పప్రభుత్వం అభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 49 మందికి కళ్యాణలక్ష్మి, 43 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఒక మాట తర్వాత ఒక మాట చెప్పలేమని, అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలియచేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసినా మెదక్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఇస్తామని అమలు చేయలేదని ఎద్దేవ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలోనే మెదక్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేశామని తెలియజేశారు. త్వరలోనే అడ్మిషన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకరంపేట మండలానికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ మన్నన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, స్థానిక మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, గంగా నరేందర్, ఆవుల గోపాల్ రెడ్డి, సుధాకర్, మోహన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుపై గుంతలను పూడ్చిన మున్సిపల్ సిబ్బంది



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలోని 16వ వార్డులో సీసీ రోడ్లపై ఏర్పడిన గుంతలను అధికారులు శుక్రవారం సిమెంట్ వేసి పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్ కోడిప్యాక నారాయణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో నిజాంపేట మండల కేంద్రం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రం లైట్లు లేక చిమ్మ చీకట్లో మగ్గుతున్నది. ఒకపక్క నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్న తరుణంలో రోడ్డుకు ఇరువైపులా లైట్లు లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సంవత్సరం నుంచి మండల కేంద్రంలో లైట్లు సరిగా లేక రాత్రిపూట అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుపై వచ్చి పోయే వాహనాల వెలుతురు, రోడ్డుపై ఉన్న దుకాణాల లైట్లు తప్ప స్తంభాలకు లైట్లు లేకపోవడమేమిటని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులను వివరణ కోరగా గ్రామ పంచాయతీలో నిధులు లేవని సబ్ స్టేషన్ వారు ఎల్సి ఇవ్వడం లేదని పొంతన లేని సమాధానాలు చెప్తున్నారని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రంలో వీధిలైట్లు వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

అనాధ బిడ్డలకు ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన చెరివిరాల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మంజీరా స్కూల్ యాజమాన్యం రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అనాధ ఆడబిడ్డలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పప్పుల సిద్ధరాంరెడ్డి, పన్యాల వెంకటరెడ్డి, చల్మేటి ప్రసాద్, ఘట్క శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి కిషోర్ గౌడ్, వెంకట్, సామల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ జేఏసీ కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ-నర్సాపూర్

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ జేఏసీ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులుగా నాగరాజ్, మురళి, సురేష్, శ్రీనివాస్, రాములు, గౌరీ శంకర్, సంతోష్, తిరుపతి, లక్ష్మణ్, నరేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. అనంతరం డీఈకి వినతి పత్రం సమర్పించారు

బతుకమ్మకు ఈసారి రాళ్లదారేనా..?

- మల్లెచెరువు కట్టపై మహిళల ఇక్కట్లు
- మూడేళ్లుగా బతుకమ్మతో కంకర రాళ్లపైనే నడక
- సమస్య పరిష్కరిస్తాడని ఎమ్మెల్యే రోహిత్‌పై ఆశలు



నవతెలంగాణ-రామాయంపేట

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పండగ అయినా, బతుకమ్మ పండగ వచ్చిందంటే, కొద్ది రోజుల ముందు నుండే ప్రభుత్వం తరపున అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంటారు. మహిళలు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే ఈ పండుగకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తుంటారు. కానీ మెదక్ జిల్లా రామాయంపేటలో గత మూడేళ్లుగా మహిళలు బతుకమ్మను చేతబట్టుకొని రాళ్లపై నడుస్తూ, నానా అవస్థలు పడుతూ చెరువుకు చేరుకుంటున్నారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బతుకమ్మను తీసుకెళ్లేందుకు రాళ్లదారి తప్పేటట్టు కనిపించడం లేదు.

నాలుగేళ్లుగా పూర్తికాని పనులు..

నాలుగు సంవత్సరాల క్రితం రామాయంపేట పట్టణానికి ఆనుకొని ఉన్న మల్లెచెరువును మినీ ట్యాంక్ బండ్ చేయాలనే ఉద్దేశంతో, మిషన్ కాకతీయ నాలుగవ విడతలో రూ.1,56,46,000లు నాటి ప్రభుత్వం నుంచి విడుదలయ్యాయి. ఈ నిధులతో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చెరువు కట్ట పటిష్టం చేయడంతో పాటు తూము నిర్మాణం, అలుగు నిర్మాణం, పంట కాలువలు, కట్టు కాలువల నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటితోపాటు చెరువు కట్టపై కంకర వేసి, నిధులు అయిపోయాయని వదిలేశారు. నాటి నుంచి మహిళలు మల్లెచెరువు కట్టపై తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

మూడేళ్లుగా బతుకమ్మతో కంకర రాళ్లపైనే నడక

గత మూడేళ్లుగా ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలు బతుకమ్మను ఎత్తుకొని కంకర రాళ్లపై నడవక తప్పడం లేదు. సుమారుగా కిలోమీటర్‌కు పైగా పొడవున్న ఉన్న ఈ చెరువు కట్టను దాటి, వెంకన్న గారి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను తీసుకెళ్లే సమయంలో కాళ్లకు చెప్పులు లేకుండా నడవడం సాంప్రదాయం. కిలోమీటర్‌కు పైగా కాళ్లకు చెప్పులు లేకుండా కంకర రాళ్లపై నడవడంతో మహిళలు నానా అవస్థలు పడుతున్నారు.



కోటిన్నర నిధులకు టెండర్ ప్రాసెస్ పూర్తి కాలేదు

మున్సిపల్ ఏఈ సాయిరాం రెడ్డి

కంకర రోడ్డుపై బీటీ రోడ్డు వేయడానికి గత ప్రభుత్వ హయాంలో కోటిన్నర నిధులు మంజూరు అయ్యాయి. టెండర్లు వేసినా వాటిని ఓపెన్ చేయలేదు. టెండర్ ప్రాసెస్ పూర్తికానందున మల్లెచెరువు కట్టపై బీటీ రోడ్డు పనులు చేపట్టలేదు.

సమస్య పరిష్కరిస్తారని ఎమ్మెల్యే రోహిత్‌పై ఆశలు

గత మూడేళ్లుగా బతుకమ్మ పండగకు కంకర రోడ్డుతో నానా అవస్థలు పడుతున్న మహిళలకు నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన రోహిత్ రావు ఊరట కలిగిస్తారని స్థానికులు ఎదురుచూస్తున్నారు. ఇంకా నెలరోజుల సమయం ఉన్నందున, ప్రత్యేక చర్యలు తీసుకొని, యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహిస్తే సమస్యకు ఊరట లభించే అవకాశం ఉంది.

ఆయిల్ ఫామ్ సాగులో జిల్లా అగ్రస్థానంలో నిలవాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ పట్టణంలో గల నర్సఖేడ్ ఏరియాలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ ఫామ్ తోటలకు అనుకూలంగా ఉందని ఆయిల్ ఫామ్ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధ్రువీకరించారని తెలిపారు. 2024-25 సంవత్సరానికి మెదక్ జిల్లాలో రెండు వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగుకు ప్రణాళికలు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1176 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 25 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలు పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో 74 మంది రైతులు 336 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టారన్నారు. ప్రభుత్వం ద్వారా 336 ఎకరాలకు సంబంధించి 13 లక్షల రూపాయల సబ్సిడీని రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఒక రైతు గరిష్టంగా 12. 50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై 90 % రాయితీ సదుపాయం కల్పించబడుతుందన్నారు. జిల్లాలోని రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడులు, లాభం పొందాలని ఆకాంక్షించారు. ఇతర వివరాల ఉద్యానవనాధికారి మెదక్ (8977714423), ఉద్యానవన అధికారి నర్సాపూర్(8977714422) సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన, పట్టి పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్, ఉద్యానవన అధికారులు రచన, సంతోష్ కుమార్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ, జిల్లా ఆయిల్ ఫామ్ విస్తరణాధికారులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడుతాం

- మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

ప్రభుత్వ స్థలాలను కాపాడుతామని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తెలిపారు. పట్టణంలో మెయిన్ రోడ్డు మీద ఉన్న పిట్టల లచ్చి ఘోరీకి సంబంధించిన భూమి వివాదం నెలకొన్న సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని పిట్టల లచ్చి గౌరీకి సంబంధించిన భూ వివాదంపై రాద్ధాంతంగా మారుతున్నందున మున్సిపల్ కార్యాలయం, పాలక వర్గం తరపున ప్రత్యేకమైన ప్రకటనను జారీ చేయడం జరిగిందన్నారు. తూప్రాన్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ స్థలాల, ప్రభుత్వ ఆస్తుల పట్ల చూపిన బాధ్యతను వైఖరినే ఇక ముందు కూడా కొనసాగిస్తామన్నారు. అంతేకాకుండా మేము "ప్రభుత్వ స్థలాల రక్షణకు కట్టుబడి ఉన్నామనే విషయాన్ని మరోసారి రూఢీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ స్థలాలన్నీ కూడా ఎప్పటికైనా ప్రజలకు సంబంధించినవేనన్నారు. వాటిని ముందు తరాల వారి కోసం పదిలంగా రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కావున ఎట్టి పరిస్థితులలో మున్సిపాలిటీకి చెందిన ఆస్తులను చేజార్చుకునే ప్రసక్తి లేదన్నారు. అంతే కాకుండా ఉమ్మడి ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల పరం కాకుండా చూడాల్సిన గురుతరమైన బాధ్యత అధికారులు, పాలకవర్గానికి ఉందన్నారు.

ప్రమాదాలకు నిలయంగా ట్రాన్స్ఫార్మర్లు



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రైతు వేదిక వెనుక భాగంలో ముస్లిం హాస్టల్ మదర్సాకు అనుకోని ఉన్న విద్యుత్తు ట్రాన్సుర్లు ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. మదర్స హాస్టల్ కు అనుకోని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కనబడకుండాపిచ్చి మొక్కలతో అల్లుకుపోయాయని, ఈ పరిసరాలలోకి ఎవరైనా తెలియక పెద్దలు పిల్లలు వెళ్లిన, మేత కోసం పశువులు వెళ్లినా విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. సాయంత్రం సమయంలో ఎవరైనా మలవిసర్జనకు వెళ్లిన తీగలకు అల్లిపోయిన చెట్లకు ఎర్త్ సప్లై అయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లకు అల్లుకున్న గడ్డిని అల్లిన తీగలను తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్, షానమాద్, ఇస్రాఫీల్, శ్రీనివాస్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



నవతెలంగాణ-పాపన్నపేట

విద్యార్థులు శ్రద్ధతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పాపన్న పేటలో నవయువసేవా సంఘం గణేష్ మండలి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు పోటీతత్వంతో చదవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకుముందు మండపం వద్ద మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఏఎస్సై సంగన్న, మాజీ సర్పంచి గురుమూర్తి గౌడ్, నాయకులు నరేందర్ గౌడ్, చోటు, ఉపాధ్యాయులు నాగరాజు, నవయువ సేవా సంఘం సభ్యులు సురేందర్ సింగ్, ఆంజనేయులు, సాయి ప్రశాంత్, వికాస్, నితిన్, దిలీప్, శరత్, భాస్కర్, లింగం, శివాజీ, సంతోష్, అఖిల్, తదితరులున్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు











నవతెలంగాణ-నిజాంపేట

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిల అక్రమ అరెస్టులను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చలో హైదరాబాదుకు పిలుపునివ్వడంతో నిజాంపేట పోలీసులు తెల్లవారుజామున బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేయడం దారుణమన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష నాయకులపై ఏనాడు కూడా దాడులు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షులు చల్మేటి నాగరాజు, బాపురెడ్డి, స్వామి గౌడ్, సంపత్, సుధాకర్ రెడ్డి, రంజిత్ గౌడ్, మావురంరాజు, నాయిని లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-చిన్న శంకరంపేట

బీఆర్ఎస్ పార్టీ నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఛలో హైదరాబాద్ పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు వారిని అరెస్టు చేశారు. పట్లోరి రాజు, సాయంపోచయ్య, నునావత్ లాలు, మైపాల్ రెడ్డి, లాలియా, తోట రమేష్, బానోవత్ లాలు, కుంట నరేష్, తదితరులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండలం బీఆర్ఎస్ నాయకులను ఎస్సై శంకర్ ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఛలో హైదరాబాద్ పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. అరెస్టులు ప్రజాస్వామికమని మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, బీఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, తదితరులను ముందస్తు గా అరెస్టు చేశారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు అర్ధరాత్రి నుంచి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తరలి వెళున్న బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, ఏన్నవరం శ్రీనివాసరెడ్డి, తోట నరసింహులు, పిఏసిఎస్ డైరెక్టర్ హెూమ్రిశెట్టి రమేష్ చందర్ గుప్తా, అశోక్ గౌడ్ మహేష్ యాదవ్ ఎనిమిదో వార్డ్ మెంబర్ శ్రీనివాస్ గౌడ్ సినింగి కిష్టయ్య, శ్రీధర్ రెడ్డి, హౌస్‌ల యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - తూప్రాన్

మండలంలోని బీఆర్ఎస్ నాయకులను తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం ఎక్కడికక్కడే ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడి, అనంతరం జరిగిన ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ కౌన్సిలర్‌లను, ప్రజాప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేశారు. కౌన్సిలర్‌లు బొంది వెంకట్ గౌడ్, భైరం సత్యలింగం, మామిడి వెంకటేష్, దుర్గారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లు కత్తుల సత్యనారాయణ, రమేష్, జంగం రమేష్, బిఆర్ఎస్ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు సరాఫ్ సతీష్ చారి, మైనార్టీ అధ్యక్షులు షేక్ భురాన్, ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ రావు, వెంకటాయపల్లి గ్రామ కొంసానిమల్లారెడ్డి, కొంసాని శ్రీనివాస్ రెడ్డి, తొంట నర్సింలు, నక్కలపల్లి మల్లేష్,తీగుళ్ల భాను, తిగుళ్ల భాస్కర్, జంగం మల్లేష్, చిమల్దారి వెంకటేష్, కిష్టారం మహేష్, కిష్టారం లక్ష్మణ్, బామని మల్లేష్, చాకలి రాజు, బొడ్డు నాగరాజు తదితరులను ఎస్ ఐ శివానందం ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు.

కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం

- ఎమ్మెల్యే రోహిత్ రావు



నవతెలంగాణ-నార్సింగి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేరుస్తానని, ప్రతి సమస్యను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఎమ్మెల్యే రోహిత్ రావు చెక్కులను అందజేశారు. శేర్ పల్లి 2, శంకాపూర్ 2, జప్తి శివనూర్ 2 గ్రామాల లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం రోహిత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో చేయని అభివృద్ధిని 9 నెలల లోపే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మాటలలో కాకుండా అభివృద్ధిని చేతలలో చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ కరీం, మండల స్పెషల్ ఆఫీసర్ దయానంద రెడ్డి, ఎంపీడీవో ఆనంద్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, ఆర్.డబ్లు.ఎస్ ఏఈ స్వప్న, జూనియర్ అసిస్టెంట్ భాను, అంజమ్మ, కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ, నాయకుడు అంచనూరి రాజేష్, కేశవులు, చందు యాదవ్, దొంతి స్వామి, మండల,పట్టణ అధ్యక్షులు వివిధ గ్రామాల ప్రజలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ నాయకులపై ఉద్యమిస్తాం

- మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులపై ఉద్యమిస్తామని మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ హెచ్చరించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వీధి రౌడీల్లా ఉసిగొల్పుతూ రెచ్చగొడుతున్నారన్నారు. బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడి అమానుషమని దాడిని ఖండించారు. మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు ప్రజా ప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేరాలను అదుపు చేసేందుకు ఆటో డ్రైవర్లకు అవగాహన

- వెల్దుర్తి ఎస్ఐ రాజు



నవతెలంగాణ-వెల్దుర్తి

నేరాలు అదుపు చేయడం కోసం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణములో జిల్లా ఎస్పీ, తూప్రాన్ డిఎస్పి, సిఐ, ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం నుంచి నర్సాపూర్ మెదక్ తూప్రాన్ వెళ్లి ఆటో డ్రైవర్లకు నేరాలను అదుపు చేయడానికి ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్ఐ రాజు తెలిపారు. నరసాపూర్ మెదక్ తూప్రాన్ రూట్లో వెళ్లే ఆటోలకు ముందు వెనక భాగాల్లో నెంబర్లను ముద్రిస్తామని తెలిపారు. ఎక్కడైనా యాక్సిడెంట్ నేరాలు జరిగితే పోలీస్ సిబ్బందికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పోలీస్ స్టేషన్‌లో రికార్డును ఉంచుతామని తెలిపారు. డ్రైవర్లు తప్పకుండా లైసెన్సులను కలిగి ఉండాలన్నారు. ఆటోల ఫిట్నెస్ ఎప్పటికప్పుడు చెక్ చేసుకుని రోడ్డుపై నడపాలని సూచించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్యాసింజర్‌ను తరలిస్తే ఓవర్ లోడ్‌తో ఆటో అదుపుతప్పి ప్రమాదం జరిగే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్త వలన ఎంతో మంది ప్రాణాలు బలవుతున్నాయన్నారు. డ్రైవర్లు మీ కుటుంబాలను గుర్తుంచుకొని ఆటోలను జాగ్రత్తగా నడిపి కుటుంబాలను పోషించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీకి వార్డుల ప్రకటన



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామపంచాయతీ నుంచి కాసిం పూర్ తాండాను నూతన గ్రామ పంచాయతీగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల యువజన కాంగ్రెస్ నాయకులు రామచందర్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ఆదేశానుసారం నూతన మండలంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందుకుగాను 6 వార్డులుగా ఏర్పాటు చేయగా ఓటర్ లిస్టు అంగన్వాడీ కేంద్రంలో పబ్లిష్ చేయడం జరిగింది. కాశీంపూర్ తాండావాసులు ఓటర్ లిస్టులలో పేర్లు తప్పులుగా నమోదు అయినట్లయితే సరి చేసుకోవడానికి ఈ నెల 21 తేదీ వరకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్, పంచాయతీ సెక్రెటరీ గీతాంజలి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నందిని, అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి పాల్గొన్నారు.


ప్రెస్ అకాడమీ చైర్మెన్‌ను కలిసిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి, టీయుడబ్ల్యుజె(ఐజెయు)అధ్యక్షులు విరహత్ అలీని చేర్యాల డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శుక్రవారం హైదరాబాద్ లోని ప్రెస్ క్లబ్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మల్లికార్జున స్వామి వారి ప్రసాదాన్ని,ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, డివిజన్, మండల స్థాయి జర్నలిస్టుల హెల్త్ కార్డులు కార్పొరేట్ హాస్పిటల్‌లో చెల్లుబాటు అయ్యేలా చూడాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వారిని కోరినట్లు ఎలక్ట్రానిక్ మీడియా టీయు డబ్ల్యు జె(ఐజెయు)సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మంతెన చంద్రారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా చేర్యాల డివిజన్ అధ్యక్షులు కడుదూరి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రేణికుంట నవీన్, కోశాధికారి మలిపెద్ది బాల్ లింగం, సభ్యులు బెజాడి అంజిరెడ్డి, కర్ర చంద్రారెడ్డి,అశోక్ రాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లంచం అడిగితే ఫోన్ చేయండి



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యుత్ శాఖలో అధికారులు, సిబ్బంది ఎవరైనా లంచం అడిగితే ఫోన్ చేయాలని విద్యుత్ శాఖ సూపరిండెంటింగ్ ఇంజనీర్ టి ఆర్ చంద్ర మోహన్ వినియోగదారులకు సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సిఎండి టీజీఎస్పీడీసీఎల్ ఆదేశాల మేరకు ప్రతి ఎలక్ట్రిసిటీ ఆఫీసులలో, సర్కిల్ ఆఫీసు, డివిజన్ ఆఫీసు, సబ్ డివిజన్ ఆఫీసు , సెక్షన్ ఆఫీస్, ఈ ఆర్వో ఆఫీసు, ట్రాన్స్ఫార్మర్ రిపేర్ సెంటర్, సబ్‌స్టేషన్లలో ఎవరైనా విద్యుత్ పనులు చేసినప్పుడు విద్యుత్ సిబ్బంది లంచము డిమాండ్ చేస్తే పై నెంబర్లకు ఫోన్ చేయాలని, ఆ యొక్క స్టిక్కర్లను ప్రతి ఆఫీసులో అతికించామని తెలిపారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ అడపడుచులను అవమాన పరచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాల వస్త్రాలను కించపరచడం సిగ్గు చేటన్నారు. ఈ విషయమై బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలు నోరు మెదపకపోటం అస్యపదమన్నారు. తెలంగాణ వీరనారి మహిళల్లారా మేల్కొండి కౌశిరెడ్డిని నిలదియాలని పిలుపునిచ్చారు.

కేజీబీవీ పాఠశాలలో వైద్య శిబిరం



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా.దీపా ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్త పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. కేజీబీవీ పరిసరాలను పరిశీలించి వంటశాలను, స్టోర్ రూమును, తరగతి గదులను, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. పరిశుభ్రమైన నీరు, కూరగాయలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ భాగ్యలక్ష్మీ, ఐసీడీఎస్ సూపర్ వేజర్ దేబోర రాణి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, తదితరులున్నారు.

గజ్వేల్ అభివృద్ధి నర్సారెడ్డితోనే సాధ్యం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డితోనే సాధ్యమవుతుందని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మామిడి కృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు దశలవారీగా అమలు జరుగుతున్నాయని అన్నారు. రైతు రుణమాఫీ చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీని 3 విడతల్లో పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కింది అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలో స్టీల్ ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల ప్రాథమిక పాఠశాలలో 120 మంది విద్యార్థులకు సిద్దిపేట చెందిన వ్యాపార వేత్త వీరమల్లు లక్ష్మీ, రాజేశం, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషం అని అన్నారు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చేయాలని దాతల దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్య క్రమంలో దాత వీరమల్లు లక్ష్మీ రాజేశం కుటుంబం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన మేడం అధ్యక్షత వహిస్తూ నూతనంగా విచ్చేసినటువంటి మొదటి సంవత్సరం విద్యార్థినులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా కళాశాల సీపీడీసీ మెంబర్స్ టీ లక్ష్మణ్ , పరమేశ్వర చారి, ఆకుల నరేష్ బాబు హాజరయ్యారు. నూతనంగా విద్యార్థినిలకు ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులలో మిస్ కాలేజ్ గా బీకాం విద్యార్థిని సెలెక్ట్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీలత మేడం, అధ్యాపక బృందం ,అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

విద్యార్థి కళాశాల ఫీజు చెల్లించిన చక్రధర్ గౌడ్

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు గ్రామంలో గత కొంత కాలం క్రితం మరణించిన రఫిక్ కుమారుడు ఎం .డి.షాదుల్లా కళాశాల ఫీజు ను ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ చెల్లించారు. ఇంతకు ముందు రఫిక్ కుటుంబాన్ని పరామర్శించిన చక్రధర్ గౌడ్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించిన విషయం తెలిసిందే. కూతురు చదువు మధ్యలో నే ఆపివేసిందని కుటుంబ సభ్యులు వివరించారు. రఫిక్ కొడుకు చదువు బాధ్యతను తీసుకొంటానని హామి ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం అతని ఫీజ్ రూ. 12,700 కళాశాలకు చెల్లించారు. వారి కుటుంబం మీకు ఎల్లప్పుడూ ఋణ పడి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్ అన్నారు.

బాలికల రోడ్డు సైక్లింగ్ పోటీలకు వెళ్లిన క్రీడాకారులు



నవతెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 14న,15న నిజామాబాద్ జిల్లాలో ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ రోడ్ సైక్లింగ్ ఈవెంట్ ఖేలో ఇండియా, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయని, జిల్లా నుంచి క్రీడాకారులతో వెళుతున్నట్లు సిద్దిపేట ఖేలో ఇండియా సెంటర్ కోచ్ సంజీవ్‌లు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ రోడ్ , ట్రాక్ సైక్లింగ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ పోటీలు జరుగుతాయని, సౌత్ జోన్ కోసం ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ రోడ్ సైక్లింగ్ ఈవెంట్‌ను నిజాంబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఖమ్మంపల్లి పాఠశాలకు ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ అందజేత



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం, ఖమ్మం పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం గ్రామానికి చెందిన మంద శ్రీనివాస్ రెడ్డి, పద్మ నారాయణలు ప్యూరిఫై వాటర్ ఫిల్టర్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సంద ర్భంగా దాతలు మాట్లాడుతూ కష్టపడి చదివి గ్రామానికి పేరు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు పట్నం భూపాల్, మాజీ సర్పంచ్ దామ శంకరయ్య, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ మహిళా సైక్లింగ్ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-చిన్నకోడూరు

సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూ రు మండలం ఇబ్రహీం నగర్ ఆదర్శ పాఠశాల కళాశాల ఇంటర్ బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నిలు కుచ్చుల రాగిణి, బాసంపల్లి వైష్ణవిలు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 14న, 15న నిజామబాద్ జిల్లాలో జరిగే కేలో ఇండియా ఉమెన్ లీగ్ రోడ్ రేస్ సైక్లింగ్ పోటీలలో పాల్గొంటారని కేలో ఇండియా సైక్లింగ్ కోచ్ సంజీవ్, కళాశాల ప్రిన్సిపల్ పద్మా లత, స్థానిక ఫిజికల్ డైరెక్టర్ గుండి ప్రవీణ్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు విద్యార్థులు అభినందించారు.

కష్టజీవుల విముక్తి కోసం పోరాడిన నేత కామ్రేడ్ ఏచూరి

- ఏచూరి మృతి యావత్ దేశానికి తీరని లోటు
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- చేర్యాల పార్టీ కార్యాలయంలో ఏచూరి సంతాప సభ



నవతెలంగాణ-చేర్యాల

కష్టజీవుల విముక్తి కోసం తుది శ్వాస విడిచే వరకు పోరాడిన గొప్ప పోరాట యోధుడు, మార్క్సిస్టు మేధావి, సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. చేర్యాల మండలంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి అధ్యక్షతన సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం సీపీఐ(ఎం), వామపక్షాలకే కాకుండా యావత్ దేశానికి తీరనిలోటని అన్నారు. గొప్ప సైద్ధాంతిక నిబద్ధతగల నేత, మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంటేరియన్, సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలపై అనర్గళంగా మాట్లాడగలిగిన సీతారాం ఏచూరి మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. 50 ఏళ్ల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశా నిర్దేశం చేశారన్నారు. పార్టీలకతీతంగా అందరూ అభిమానించే గొప్ప నేత సీతారాం ఏచూరని, పాలకుల విధానాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ వాటిని పార్లమెంటు లోపల బయట పోరాడిన గొప్ప నేత అని తెలిపారు. దేశ రాజకీయాలలో ఏచూరి సుదీర్ఘ కాలం పాటు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. దేశంలో వామపక్ష ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయే క్రమంలో అనేక శక్తులను ఐక్యం చేయడంలో తను తీసుకున్న బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన నాయకుడని అన్నారు. ప్రపంచంలో అనేక దేశాలలో విపత్కర పరిస్థితిలో సంక్షోభాల సమయంలో నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం పరిష్కారం చూపిన గొప్ప నాయకుడని అలాంటి నాయకుడు మరణించడం దేశానికి ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు . సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల, మద్దూరు మండలాల కార్యదర్శులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట్ట మండల బాధ్యులు చొప్పరి రవికుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లి బిడ్డల సంరక్షణకు పౌష్టికాహారం తప్పనిసరి

- గజ్వేల్ ప్రాజెక్ట్ సీడీపీఓ సరిత



నవతెలంగాణ-రాయపోల్

పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు సురక్షితంగా ఉంటారని రాబోయే తరం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కావాలంటే గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం తప్పనిసరిగా అవసరమని గర్భిణులకు పుట్టబోయే బిడ్డ సురక్షితంగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలని గజ్వేల్ ప్రాజెక్ట్ సీడీపీఓ సరిత అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి రైతు వేదికలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది పోషణ్ అభియాన్ లో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. పోషకాహార లోపంలేని గ్రామాల లక్ష్యంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తుందన్నారు. బిడ్డకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జన్మించాలంటే తల్లి తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించి పోషణ ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాంసాగర్ సెక్టార్ సూపర్వైజర్ షబానా, రాయపోల్ సెక్టార్ సూపర్వైజర్ అనురాధ, వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు రజిని, రాయపోల్, రాంసాగర్ సెక్టార్ల అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణీ, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్ పూర్ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-జగదేవపూర్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పాఠశాల స్థాయి క్రీడా పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిగుల్ నందు ఈనెల 19న బాలురకు 20న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు జగదేపూర్ మండల ఇన్చార్జి విద్యాధికారి ఉదయభాస్కర్ ఎస్ జి ఎఫ్ మండల సెక్రెటరీ ఏలియాస్ రాములు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఒక క్రీడాకారుడు ఒక క్రీడాంశంలో పాల్గొనే ఇట్టి క్రీడలను బాల బాలికలకు వేరువేరుగా కొక్కో, కబడ్డీ ,వాలీబాల్ క్రీడాంశాలలో క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మరియు విజేతలను మండలం తరఫున ఎంపిక చేసి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుంది అన్నారు. ఇట్టి పోటీలలో16 ఏళ్లలోపు ఉన్నావారిని సీనియర్ గానూ 13 ఏళ్ల లోపు ఉన్నా వారిని జూనియర్ విభాగంలో పాల్గొనుటకు అర్హులు, ఎఫ్ ఐ ఫీజును జిల్లా విద్యాధికారి చెల్లించిన వారికి అవకాశం ఉంది అన్నారు. క్రీడలో లలో పాల్గొనే పాఠశాలలు తగు రీతిగా ఎంట్రీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిగుల్ పాఠశాలలో సమర్పించాలన్నరు. ఒక జ్ఞాపకతో పాటు మార్చ్ ఫాస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు కూడా బహుమతులు ఉంటాయని వారు తెలిపారు. మరింత సమాచారం కొరకు స్థానిక పీడి , రాజిరెడ్డి 9701399639 నంబర్ను సంప్రదించగలరు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

30 ఏళ్లుగా కొనసాగుతున్న డైరెక్ట్ అపాయింట్మెంట్ ఉద్యోగుల మెరిట్ కం, రోస్టర్ సీనియారిటీ విధానం, పదోన్నతి తరువాత కాన్సిక్వేన్షియల్ సీనియారిటీ కొనసాగింపును ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగులకు కొనసాగించాలని విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్షులు స్వామి దాస్, సెక్రటరీ కనకయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యుత్ ఎస్ ఇ కార్యాలయం ముందు రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల జేఏసీ పిలుపులో భాగంగా తమ సమస్యల పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాదాస్పదమైన టిఓఓ 954, ఎస్ ఓ ఓ 37, ఎస్పిఓఓ 101, టీజీఓఓ62 ఆర్డర్లను రద్దు చేయాలనీ, కాన్సీక్వెన్షియల్ సీనియారిటీని కొనసాగించాలనీ, ఆర్టీజన్ల డిమాండ్స్ కన్వర్షన్, ఏపీ ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలనీ విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు. ఈనెల 16 వరకు ఎస్ ఈ కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షులు రాజ మల్లయ్య, సెక్రటరీ లక్ష్మణ్, నాయకులు మల్లేశం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

దాడుల సంస్కృతితో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో తాజా మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొన్న టిదాకా నల్గొండలో దాడి, ఖమ్మంలో దాడి, సిద్దిపేటలో దాడి, ఇప్పుడేమో హైదరాబాదులో దాడి.! హరీశ్ రావు లాంటి నేతలను ఎదుర్కోలేక ఇటువం టి దాడులకు పాల్పడుతున్నారు అని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎప్పుడూ కూడా ఇట్లాంటి దాడులకు పాల్పడలేదు అని తెలిపారు. డైవర్ట్ పాలిటిక్స్‌కు తెరలేపుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిమీద, అరికపూడిగాంధీని పంపి దాడి చేయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తోటిశాస నస భ్యుడిపైన జరిగిన దాడిని తెలుసుకుని హరీశ్ రావు, ఎమ్మెల్యేల బృందం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి న్యాయం చేయాలని అడుగగా వారిని అన్యాయంగా అక్రమం గా అరెస్టు చేసి, రాత్రి రెండు గంటల వరకు తిప్పడం దేనికి నిదర్శనం? అంటూ ప్రశ్నించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు అన్నారు. రానున్న రోజుల్లో తప్పకుండ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు అని తెలిపారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుబ్బాక

దేశంలో సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజెప్పడం పరిపాలన సులభతరం చేయడానికి, దేశ ఐక్యతకు హిందీ భాష దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ సాదత్ అలీ చెప్పారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "హిందీ దివస్" ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు హిందీలో నిర్వహించిన క్విజ్, ఉపన్యాసం,చిత్రలేఖనం, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల్ని అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం,సీ ఆర్ పీ నవీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హిందీ విభాగాధిపతి డాక్టర్ అమలాదేవి ఆధ్వర్యంలో హిందీ దివస్‌ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14న కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా గుర్తిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. హిందీ భాష ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఐక్యూఏసి.కోఆర్డినేటర్ ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమ పథకాలు గ్రామాల్లోని పేదలకు చేరాలి

- మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్



నవతెలంగాణ-గజ్వేల్

దేశాన్ని వికసిత్ భారత్ గా మార్చడంలో ప్రతి కార్యకర్త ముందుకు రావాలని, కేంద్రంలోని బీజేపీ సర్కార్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామాల్లోని పేదలకు చేరాలని, దేశంలో బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురవారెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అతి పెద్ద పార్టీగా తీర్చిదిద్దడమే సభ్యత్వ నమోదు కార్యక్రమ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. కాగా మొదటగా బీజేపీ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించగా, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషన్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బీజేపీ మండలాల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న అధికారులు



నవతెలంగాణ-రాయపోల్

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, విరివిగా మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం. సమృద్ధిగా వర్షాలు కురవాలంటే చెట్లు అధికంగా ఉంటేనే వర్షాలు కురుస్తాయని ఇలాంటి లక్ష్యాలతో ప్రభుత్వాలు మొక్కలు నాటాలని నిర్దేశించుకుని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ మొక్కలు నాటుతారు. తెలంగాణ రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం పెంచడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విస్తృతంగా కృషి చేస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో హరితహారం పేరుతో ప్రతి వర్షాకాలం మొక్కలు నాటి వాటిని పెంచాలనే బాధ్యతతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం అధికారులు పర్యవేక్షణ చేస్తూ మొక్కలు నాటారు. ఈ సంవత్సరం వర్షాకాలంలో వనమహోత్సవం పేరుతో మొక్కలు నాటడం జరిగింది. కానీ కొంతమంది అధికారులు నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది. రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో విశ్వనాథ చెరువు కట్టపై ఇరువైపుల మొక్కలు నాటడానికి తీసుకువెళ్లారు. ఆ మొక్కలు నాటకుండా కుప్పలు కుప్పలుగా వృధాగా పడవేశారు. నేటికీ చెరువు కట్టపై వృధాగా దర్శనమిస్తున్నాయి. ఇలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు వాపోతున్నారు.

వార్డుల వారిగా ఓటర్ల జాబితా





నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్, మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లోని గ్రామాల ఓటర్ జాబితాను శుక్రవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే ఈ నెల 21వ తేదీ లోపు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు లిఖితపూర్వకంగా అభ్యంతరములు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ఎంపీడీఓ బి.లక్ష్మప్ప శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు ఓటరు లిస్టు డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులో అమర్చారు. ఈ జాబితా పట్ల ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21న సాయంత్రం 5.00 గంటల లోగా తెలుపాలని వారు చెప్పారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ సబ్ జూనియర్ అండర్ 15 క్రీడా పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా తరపున జడ్పీహెచ్ఎస్ కుకునూరు పల్లి నుంచి ఇద్దరు బాలురు సిహెచ్ శ్రవణ్, ఎండి జీషన్ ఎంపికయ్యారు. ఈనెల 14, 15వ తేదీలలో హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు అని పాఠశాల ప్రధానో పాధ్యాయులు బచ్చలి సత్తయ్య, ఫిజికల్ డైరెక్టర్ క్యాతం రాజ్ కుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారుల కు కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ క్రీడా దుస్తులు , ఖర్చుల నిమిత్తము రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు .

రాజీవ్ రహదారిపై బస్సులో చెలరేగిన మంటలు



నవతెలంగాణ-కొండపాక

రాజీవ్ రహదారి కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మెదినీపూర్ బస్సు స్టేజ్ వద్ద ఆర్‌టిసి బస్సులో మంటలు చెలరేగాయి. కరీంనగర్ డిపోకు చెందిన బస్సు కరీంనగర్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తుండగా, బస్సు ఇంజన్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ విషయం తెలుసుకున్న కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చేరుకొని ప్రయాణికులను అందర్నీ కిందికి దించివేశారు. మంటలు చల్లార్చి అందులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా కాపాడారు. ఈ సందర్భంగా పలువురు పోలీసులను ప్రశంసించారు

ఉద్యోగానికే విరమణ, వ్యక్తిత్వానికి కాదు



నవతెలంగాణ-బెజ్జంకి

ఉద్యోగానికే విరమణనని వ్యక్తిత్వానికి కాదని సమాజాన్ని చైతన్యపర్చడానికి అడ్డంకుల్లేవని డీఈఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుండారం ప్రభుత్వోన్నత పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న చెలుకల తిరుపతి రెడ్డి ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి డీఈఓ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి తిరుపతి రెడ్డి దంపతులను శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేసి ఘన వీడ్కోలు పలికారు. పాఠశాలకు ఆయన సహాయ సహకారాలు అందించి ఎనలేని కృషి చేశారని,సహచర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు మరువలేనివని ప్రధానోపా ధ్యాయురాలు నాగమణి కొనియాడారు. అంతకుముందు మండలంలోని అయా గ్రామాల ప్రభుత్వోన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి దంపతులకు శాలువ కప్పి ఘన వీడ్కోలు పలికారు. ఎంఈఓ పావని, నోడల్ అధికారి హేమలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

-సొంత ఖర్చులతో మధ్యాహ్న బోజనం

ఉద్యోగ విరమణ పొందుతున్న దృష్ట్యా ఉపాధ్యాయుడు తిరుపతి రెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఘన వీడ్కోలు పలికారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 14 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు

- షీ టీం ఏఎస్ఐ కిషన్



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు మహిళల రక్షణ చట్టాలు, షీ టీమ్ విధులు, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలపై శుక్రవారం షీ టీం ఏ ఎస్ ఐ కిషన్, రాజగోపాల పేట హెడ్ కానిస్టేబుల్ యాదవ రెడ్డి, షి టీం సభ్యులు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

- రోడ్డుపై ఇసుక తొలగింపు..
- పంచాయతీ కార్యదర్శి అదేశాలు
- ఇసుకను తొలగించిన ఇంటి యజమాని



నవతెలంగాణ-బెజ్జంకి

నవతెలంగాణ కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణం వద్ద గత కొద్ది నెలలుగా రోడ్డుపై ఇసుక నిల్వ చేయడంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విస్తరించిన..ఇరుకే..ఇరుకే శీర్షికతో నవతెలంగాణ దినపత్రిక గురువారం కథనాన్ని ప్రచురించింది. నవతెలంగాణ దినపత్రిక కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి రోడ్డుపై నిల్వ చేసిన ఇసుకను తొలగించాలని ఇంటి యజమానిని అదేశించారు. శుక్రవారం ఇంటి యజమాని రోడ్డుపై నిల్వ చేసిన ఇసుకను తొలగించారు. పలువురు స్థానికులు,వాహనదారులు నవతెలంగాణ దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

ఐటీఐలో ఈనెల 20 వరకు స్పాట్ అడ్మిషన్లు



నవతెలంగాణ-దుబ్బాక

ఐ టీ ఐ లో మిగిలి ఉన్న సీట్లకు ఈ నెల 20 వరకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహించడం జరుగుతుందని దుబ్బాక ప్రభుత్వ ఐ టీ ఐ కళాశాల ప్రిన్సిపాల్ జీ.కనకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ -7, ఫిట్టర్ ట్రేడ్ -16 సీట్ల భర్తీకి ఈనెల 20 వరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆసక్తిగల విద్యార్థులు దుబ్బాకలోని ప్రభుత్వ ఐ టీ ఐ కళాశాల ను సంప్రదించాలన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ సస్పెండ్

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఏ. శంకర్ సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఉత్తర్వులు జారీ చేశారు కానిస్టేబుల్ ఏ. శంకర్ పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం నిజ నిర్ధారణ అయినందున శుక్రవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

తాగు నీరు ఎద్దడిని తీర్చిన ఎమ్మెల్యే

- కృతజ్ఞతలు తెలిపిన పలువురు గ్రామస్తులు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో నెలకొన్న త్రాగు నీరు ఎద్దడి సమస్యకు మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తోడ్పాటు అందించి పరిష్కారించారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి నూతన బోరుబావి పంపుసెట్ కొనుగోలు చేసి మరో బోరుబావి పంపుసెట్ కు మరమ్మతులు చేయించారు. శుక్రవారం గ్రామంలో త్రాగు నీరు సమస్య పరిష్కారించేల కృషి చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు, మండల కాంగ్రెస్ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

ప్రపంచ వ్యాప్తంగా అన్ని వృత్తులలో పవిత్రమైనది ఉపా ధ్యాయ వృత్తి అని, అంధకారం, అజ్ఞానాన్ని రూపుమాపి విజ్ఞాన వంతులను చేయడం గురువులకే సాధ్యమవుతుందని జిల్లా విద్యాధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్, ములుగు, వర్గల్, కొండపాక, కూకునూర్ పల్లి , మండలాలలోని వివిధ పాఠశాలలలో పనిచేస్తున్నల 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మర్కుక్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అద్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతకు ముందు సరస్వతి విగ్రాహానికి,సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు 65 సైకిల్లను జనవరి 26న అందజేస్తామని హామీనిచ్చారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఈవో ఉదయ్ భాస్కర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, రోటరి క్లబ్ స్పోర్ట్స్ చైర్మెన్ కుక్కల బాబు గౌడ్,రిజినల్ కల్చరల్ అధ్యక్షులు చంటి , ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులున్నారు.

ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి

- యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం హర్షణీయం
- దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



నవతెలంగాణ-తొగుట

ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనియ మని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంబించారు. ఈ సందర్భాగా అయన మాట్లాడుతు యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం ద్వారా తన సొంత కాళ్ల పై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గందా రి నరేందర్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షడు లింగాల కృష్ణ, బుస నిరంజన్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్య క్షడు ఊళ్లెంగల సాయి, రిపోర్టర్ చెరుకు లక్ష్మరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.


ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడలు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక లో జరుగుతున్న మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు శుక్రవారం సాయంత్రం ముగిసాయి. అండర్ 14 అండర్ 17 బాలుర బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో అండర్ 17 కబడ్డీ బాలుర, బాలికల విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి, రెండవ బహుమతులు అందజేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను కొండపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ , బందారం పాఠశాల హెచ్ఎం రామచంద్రం పిడి నర్రా భాస్కర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ ప్రతుల విడుదల



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి గ్రామ ఓటర్ ప్రతులను శుక్రవారం విడుదల చేశారు. తమ ఓటర్ వివరాలను గ్రామస్తులు సరిచూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

పీఏసీఎస్ చైర్మెన్ అరెస్ట్‌కు నిరసనగా రాస్తారోకో



నవతెలంగాణ-తొగుట

ఈరోజు గుడికందుల గ్రామంలో పీఏసీఎస్ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అరెస్ట్ కు నిరసనగా మెట్టు అలువాల రోడ్ బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు బీఆర్ఎస్ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ఈ దుర్మార్గం చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. రౌడీ రాజ కీయాలతో పరిపాలనను నడపాలనుకోవడం మూర్ఖత్వం అన్నారు. ఖబర్దార్ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాల్లారా ఖబర్దార్ అని హెచ్చరించారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు సాధిద్దాం

- పేదల పెన్నిధి కామ్రేడ్ సీతారాం ఏచూరి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కాముని గోపాలస్వామి








నవతెలంగాణ-మిరుదొడ్డి

పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎర్రజెండా కు అండగా నిలిచిన నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు కాముని గోపాలస్వామి అన్నారు. శుక్రవారం అక్బరుపేట్ భూంపల్లి మండలం రుద్రారం గ్రామ కమిటీ అధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ ఏచూరి మరణం సీపీఐ(ఎం) పార్టీ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని అత్యంత కీలకమైన కామ్రేడ్ను కోల్పోయామని దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. సీతారాం ఏచూరి గత 50 ఏళ్లుగా సీపీఐ(ఎం) పార్టీలో అత్యంత చురుకుగా కీలకంగా సిద్ధాంతానికి కట్టుబడి నిబద్ధతతో ఎన్ని కష్టాలు ఒడిదుడుకులు వచ్చిన మొక్కవోని దీక్షతో విప్లవ సాధన కోసం కార్మిక కర్షక పక్షపాతిగా తుది శ్వాస వదిలేవరకు పోరాడిన గొప్ప వ్యక్తిత్వం అని అన్నారు. నేడు భారతదేశంలో మతోన్మాదం, ప్రైవేటీకరణ ప్రజానీకానికి పెను ప్రమాదంగా మారాయని ఏచూరి స్ఫూర్తితో మతోన్మాదంపై, ప్రైవేటీకరణ పై జరిగే పోరాటాల్లో సీపీఐ(ఎం) కార్యకర్తలు సానుభూతిపరులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఇదారి క్రాంతి, పార స్వామి, పార్టీ సభ్యులు ఊస నాగరాజు, ఎండి షఫీ, షాదుల్, అన్వర్, పడాల శ్రీనివాస్, బోయిని నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సమకాలీన కాలంలో వామపక్ష, కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకుల్లో ఆయన ఒకరుగా పని చేశారని, ఏచూరి మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ అన్నారు. శుక్రవారం దుబ్బాక మండల కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.భాస్కర్ మాట్లాడుతూ 1974లో సీపీఐ(ఎం) పార్టీలో చేరిన ఏచూరి 50ఏళ్ల కాలంలో సీపీఐ(ఎం) పార్టీకి అనేక సేవలందించారని గుర్తు చేశారు. ఏచూరి నిరంతరం పేదలు, శ్రామిక ప్రజల కోసం, ఈ దేశంలో విప్లవం కోసం జీవితాంతం పని చేసిన మహనీయుడని అన్నారు. కార్మిక, కర్షక ఉద్యమాల్లో, ఉద్యోగుల ఆందోళనలో, సరళీకృత ఆర్థిక ఉదారవాద విధానాలపై పోరాడటంలో, ప్రజాస్వామిక పోరాటాల్లో ముఖ్యంగా మతతత్వ వ్యతిరేక పోరాటంలో, దళిత,ఆదివాసి గిరిజన హక్కుల రక్షణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. మతతత్వ విభజన రాజకీయాలను ఎండగడుతూ భారతీయత అంటే ఏమిటో తెలియజేసిన తీరు చాలా గొప్పదని కొనియాడారు. సీతారాం ఏచూరి నడిచిన మార్గంలో ఆశయానికి అంకితం అవటమే ఆయనకు మనందరం అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు లక్ష్మీనరసయ్య, ఎండి సాజిద్, తదితరులు పాల్గొన్నారు

సీపీఎం పార్టీకి సీతారాం ఏచూరి చేసిన సేవలు చిరస్మనీయమని సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎండీ. సాధిక్ అన్నారు. శుక్రవారం దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా క్రియాశిలకంగా పని చేశారని గుర్తు చేశారు. ఏచూరి మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి దినేష్, పార్టీ సభ్యులు ప్రశాంత్, దూలం శ్రీనివాస్, శివ, అరవింద్ తదితరులు ఉన్నారు

నవతెలంగాణ-చేర్యాల

కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో తెలిపారు. మండల పరిధిలోని ముస్త్యాల సీపీఐ(ఎం) గ్రామ శాఖ అధ్వర్యంలో శుక్రవారం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ఏచూరి మరణం పార్టీ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు.అత్యంత కీలకమైన కామ్రేడ్ ను కోల్పోయామని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఏచూరి గత 50 ఏళ్లుగా పార్టీలో అత్యంత చురుకుగా, కీలకంగా సిద్ధాంతానికి కట్టుబడి నిబద్ధతతో ఎన్ని కష్టాలు ఒడిదుడుకులు వచ్చిన మొక్కవోని దీక్షతో విప్లవ సాధన కోసం కార్మిక, కర్షక పక్షపాతిగా తుది శ్వాస వదిలేవరకు పోరాడిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు.ఆయన ఆశయ సాధన కోసం కట్టుబడి ఉంటామని, కలలుగన్న సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు పోరాడుతామని తెలిపారు. మతోన్మాదం, ప్రైవేటీకరణ ప్రజానీకానికి పెను ప్రమాదంగా మారాయని ఏచూరి స్ఫూర్తితో వాటిపై జరిగే పోరాటాల్లో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు రేపాక కుమార్ శాఖ కార్యదర్శి గుంద్ర రవీందర్, వేచరేణి శాఖ కార్యదర్శి తాడూరి నర్సింలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు

కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సీపీఐ (ఎం) పార్టీకి, వామపక్ష రైతు సంఘాలకు తీరని లోటు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్న కోడూరు మండల రైతు సంఘం అధ్యక్షులు నకిరెడ్డి బాల్రెడ్డి, మండల కార్యదర్శి ఎడ్ల రాజా వర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

కమ్యూనిస్ట్ పోరాట యోధుడు, సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి యావద్దేశానికి తీరనిలోటని ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధుల ఆత్మ రాములు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాధుల పవన్ కుమార్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీతారాం ఏచూరి సుపరిచితుడన్నారు. దేశ రాజకీయాల్లో మంచి నేతను కోల్పోయామని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నవతెలంగాణ- దుబ్బాక

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం బాధాకరమని, ఆయన జీవితకాలం కార్మికులు,పేదల ప్రయోజనాల కోసమే ఉద్యమించిన నేత అని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ.భాస్కర్ అన్నారు. కార్మిక,కర్షక,ఉద్యోగుల ఆందోళనలు,మతతత్వ వ్యతిరేక పోరాటం, దళిత, ఆదివాసి, గిరిజన హక్కుల రక్షణ ఉద్యమంలో సీతారాం ఏచూరి చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సీపీఎం పార్టీ ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని, వామపక్ష ఉద్యమానికి ఆయన మరణం తీరని లోటన్నారు. ఏచూరి చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయానికి అంకితం అవడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళులని స్పష్టం చేశారు.సీపీఐ(ఎం) నాయకులు లక్ష్మీనర్సయ్య, ఎండీ సాజిద్, లావణ్య, రాణి ఉన్నారు.

నవతెలంగాణ-కొండపాక

సిపిఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మృతి కమ్యూనిస్టు ఉద్యమాలతో పాటు దేశానికి తీరని లోటు అని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య తెలిపారు. శుక్రవారం వెలికట్ట చౌరస్తా వద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో, వెలికట్ట గ్రామ శాఖ ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహాయం వద్ద కామ్రేడ్ సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థి దిశ నుండే వామపక్ష భావజాలాన్ని ఉనికిపుచ్చుకొని సిపిఐ(ఎం) పార్టీలో చేరి జాతీయస్థాయి వరకు ఎదిగిన నేతగా గుర్తింపు పొందాలని అన్నారు ఆయన చూపిన దారులు ఆశయాలు ఉనికి పుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను నిశితంగా పరిశీలన చేసి తగిన పరిష్కారాలు చూపేవారని నేపాల్ కమ్యూనిస్టు ఉద్యమం కూడా తన సలహాలను సూచనలు తీసుకున్నదని తెలిపారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మూడోజు కనకాచారి, కొమురవెల్లి కనకయ్య, తాటోజు రవీంద్ర చారి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

దేశ రాజకీయాల్లో ఒక స్థితప్రజ్ఞుడిని కోల్పోయామని..సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలు,స్వేరోస్ మండల శాఖ అధ్వర్యంలో ఏచూరి సీతారాం చిత్రపటానికి పూలమాల వేసి అయన మృతి పట్ల కొవ్వొత్తులతో నివాళులర్పించారు. సీపీఐ(ఎం)మండల నాయకులు బొమ్మిడి సాయిక్రిష్ణ,బోనగిరి లింగం,సంగ ఎల్లయ్య,సీపీఐ నాయకులు బోనగిరి రూపేశ్,సంగెం మధు, దొంతరవేణి మహేశ్,స్వేరోస్ నాయకులు ఉప్పులేటి బాబు,స్థానికులు బోనగిరి అర్జున్,లింగాల బాబు,కల్లూరి శ్రీను,బండిపెల్లి శ్రీను తదితరులు హాజరయ్యారు.

వర్గీకరణ కమిటీని వెంటనే నిలిపివేయాలి

- వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ మద్దెల నర్సింలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

వర్గీకరణ పై వేసిన కమిటీని వెంటనే నిలిపివేయాలి, లేనియెడల గాంధీ భవనం ముట్టడిస్తాం వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ మద్దెల నర్సింలు, సిద్దిపేట అంబేద్కర్ నగర్‌లోని మాల కుల సంఘం సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీలో మాల మంత్రి ఎందుకు లేడని ప్రశ్నించారు. కమిటీలో తప్పనిసరిగా న్యాయమూర్తి కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేస్తోంది అన్నారు. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని అన్నారు. మంత్రుల కమిటీలో మాల మంత్రి ఎందుకు లేరని నిలదీశారు. ఈ కమిటి స్థానంలో న్యాయమూర్తితో కమిషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కో కన్వీనర్ దళిత సంఘాల అధ్యక్షులు గ్యాదరి రామస్వామి, కో కన్వీనర్ గ్యాదరి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డివి దిగజారుడు రాజకియాలు



నవతెలంగాణ-దుబ్బాక

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని హైదరాబాద్ ప్రతిష్ట దిబ్బ తీసేలా వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిని నగర బహిష్కరణ చేయాలని కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన నాటినుంచి రాజకీయ లబ్ది కోసమే ప్రజల మధ్య,ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. శవ రాజకీయాలు చేసి గెలిచిన కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజల సమస్యల్ని గాలికొదిలేసాడని విమర్శించారు. శాంతిభద్రతలకు వివాదం కలిగించినందున కౌశిక్ రెడ్డిని నగర బహిష్కరణ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు, పలువురున్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఐ లతీఫ్



నవ తెలంగాణ- రాయపోల్

గణేష్ నవరాత్రులను శాంతియుత వాతావరణంలో నిర్వహిచుకొని నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తొపుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో దేవుని చెరువులో నిమజ్జనం ఏర్పడిన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గణేష్ నిమజ్జన ప్రాంతాలు చెరువులను పరిశీలించడం జరిగిందన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం రోజు సాయంత్రం త్వరగా శోభాయాత్రను ప్రారంభించాలని శోభాయాత్రలో ఎలాంటి అల్లరులు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలన్నారు. శోభాయాత్రలో డీజేకు అనుమతి లేదని భక్తి శ్రద్ధలతో భక్తి పాటలతో చిన్నపాటి సౌండ్ బాక్సులు మాత్రమే పెట్టుకొని శోభాయాత్ర కొనసాగించాలన్నారు. అన్ని గ్రామాలలో నిమజ్జనం చేసే చెరువుల వద్ద బారికెడ్లు, విద్యుత్ దీపాలు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై రఘుపతి, విద్యుత్ లైన్ మెన్ మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో తప్పులను సరిచేసుకోవాలి


- దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకటలక్ష్మి



నవతెలంగాణ- రాయపోల్

ఓటర్ జాబితాలో తప్పిదాలు ఉంటే సరిచేసుకోవాలని దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ముసాయిదా ఓటర్ జాబితాను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో వార్డుల ప్రకారం ముసాయిదా ఓటర్ జాబితాను గ్రామపంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు వారి వారి ఓటరు జాబితాలో తప్పులు ఉంటే రాతపూర్వ కంగా పంచాయతీ కార్యదర్శులకు కానీ గ్రామ బీఎల్వోలకు కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో ముసాయిదా ఓటర్ జాబితా ప్రకటన నోటీసు బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ జాబితా సవరణలకు సెప్టెంబర్ 14 నుంచి సెప్టెంబర్ 21 వరకు గడువు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఎంపీవో గఫూర్ ఖాద్రి, సీనియర్ అసిస్టెంట్ అరుణ, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉపయోగకరంగా సీఎం సహాయనిధి



నవతెలంగాణ-రాయపోల్

నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంతూర్ తాజా మాజీ సర్పంచ్ గొర్రె వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన సామల చంద్రయ్య రూ.14400, కుమ్మరి మణెమ్మ రూ. 38 వేలు, దండు ఉమారాణి రూ.12,500. సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బంధారం సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

నవ తెలంగాణ - కొండపాక

కొండపాక మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను వివిధ పోలీస్ స్టేషన్లలో ముందస్తు అరెస్టు చేశారు. రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ రాగల దుర్గయ్యను త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించగా, ఎంపీటీసీల ఫోరం స్టేట్ ప్రెసిడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్‌ను కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ తరలించారు.

బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం

నవతెలంగాణ-కొల్చారం



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి పిలుపునివ్వడంతో పోలీసులు శుక్రవారం అప్రమత్తమయ్యారు. గురువారం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద జరిగిన ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. శుక్రవారం కొల్చారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్ గుప్తా తోపాటు మాజీ జడ్పీటీసీ ముత్యంగారి మేఘాల సంతోష్ కుమార్, కొమ్ముల యాదాగౌడ్, మండల యువత అధ్యక్షుడు సంతోష్ రావు, మాజీ ఆత్మకమిటి డైరెక్టర్ ఆంజనేయులు, సోమ నర్సింహులు, రాజాగౌడ్, గ్యాస్ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బీఆర్ఎస్ శ్రేణులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు.

నవతెలంగాణ

6

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 14 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ - సిద్ధిపేట : తెలంగాణా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యని మర్యాదపూర్వకంగా సిద్దిపేట నాయకులు సాకి ఆనందన్, అలకుంట మహేందర్, మిద్దె రవి, కిషన్ కాటం కలసి ఘనంగా సన్మానించారు.



కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స సీఎంఆర్ఎఫ్ తో పేదలకు భరోసా

నవ తెలంగాణ- దుబ్బాక



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలో ఎంతోమంది నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది తమ ప్రాణాల్ని కాపాడుకుంటున్నారని అందుకు సీఎంఆర్ఎఫ్ కొండంత భరోసాను కల్పిస్తుందని కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ అన్నారు.దుబ్బాక పురపాలిక పరిధిలోని చేర్వాపూర్ 6 వ వార్డుకు చెందిన రుద్రోజి నాగరాజుకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం అందజేసి మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షల కు పెంచిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దేనని కొనియాడారు.రాష్ట్ర ప్రజల ఆరోగ్య విషయంలో సీఎం రేవంత్ రెడ్డి,వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు.జర్నలిస్ట్ మూర్తి నరేష్ రెడ్డి ఉన్నారు.

కొండపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల తిగుల్ నర్సాపూర్ గ్రామంలో గల కొండపోచమ్మ అమ్మవారిని శుక్రవారం గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. రైతులు అందరు బాగుండాలని పంటలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని అమ్మవారిని కోరుకున్నారు. తీగుల్ నర్సాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పనుగంటి రాజు, జనార్దన్ రెడ్డి భూముల , మల్లయ్య గడ్డం బిక్షపతి తదితరులు ఉన్నారు

అన్ని రకాల పూసలతో గణపతి అపురూప చిత్రం

నవతెలంగాణ-గజ్వేల్



వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా అన్ని రకాల పూసలను వినియోగించి అత్యంత అద్భుతంగా గణనాథుని చిత్రాన్ని చిత్రించి శుక్రవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ అన్ని విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరున్ని 9రోజుల పాటు భక్తులు భక్తి శ్రద్ధలతో వేడుకుంటారన్నారు. భక్తితో భగవంతుని చిత్రాలు ఎన్నో చిత్రించానని భగవంతుని ఆశీషులు ఉంటే సాధించనిది ఏదీ లేదన్నారు.

ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

- ఘనంగా సామూహిక కుంకుమార్చన

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 13వ వార్డులో సహాయ యూత్ ఏర్పాటు చేసిన గణపతి మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ షహనాజ్ సమీర్, వేద పండితులు నందగిరి శ్యామ్ ప్రసాద్ శర్మ మాట్లాడుతూ అత్యంత వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆ గణనాథుని అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు.

తారకరామ నగర్‌లో కుంకుమార్చన

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణం తారకరామా నగర్‌లో శుక్రవారం వినాయక మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు, చిన్నాలు, పెద్దలు పాల్గొన్నారు. పూజారి నేతృతంలో ఈ కార్యక్రమాన్ని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. బస్తి ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం వినాయక మండపం వద్ద ప్రసాద వితరణ జరిగింది.

రైతులతో బీజేపీ సభ్యత్వం

నవతెలంగాణ- ములుగు



సిద్ధిపేట జిల్లా, ములుగు మండలం వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీనీ శుక్రవారం ఉదయం సందర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ కేంద్ర ఐటి శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ లు రైతులను భారతీయ జనతా పార్టీ సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, కేంద్రం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలు గురించి ఎంపీ వివరించారు. ఈ కార్యక్రమంలోని గజ్వేల్ బీజేపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు మన్నె శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక యజ్ఞ హెూమం

నవతెలంగాణ-తొగుట



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కొని మండలంలోని వెంకట్రావుపేటలోని మీది బజారు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహం వద్ద శుక్రవారం వినాయక యజ్ఞ హెూమం నిర్వహించారు. జీడికంటి రాజు చార్యుల ఆధ్వర్యంలో యజ్ఞ హెూమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం జీడిపల్లి జయమ్మ - మోహన్ రెడ్డి, జీడిపల్లి లత - కొండల్ రెడ్డిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గత ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



గత ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేశారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో తొమ్మిదో వార్డులో కామణికంతా దగ్గరలో గల వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ గుళ్ళు గోపరాలకు నిధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసి దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ కార్ నర్సింగ్ రావు, అమరేందర్ రావు, టీఎన్జీవో సీనియర్ అసిస్టెంట్ శివ ప్రసాద్, రమణారెడ్డి, ఆర్.పి రెడ్డి మామిడి శంకర్, తాళ్ళ నాగరాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-తొగుట

పేరులో గాంధీ పెట్టుకొని గుండాగిరీ చేస్తున్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మీద కఠిన చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తదితరుల అరెస్ట్‌కు నిరసనగా హైదరాబాద్ కు వెళ్ళడానికి సిద్ధమైన బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకొని తొగుట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ప్రజా పద్దుల చైర్మెన్ పదవిని అరికపూడి గాంధీకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుతో సహా ఎమ్మెల్యే లను, బీఆర్ఎస్ శ్రేణులను అరెస్ట్ చేయడంపై తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, పాక్స్ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు ఎం చంద్రారెడ్డి, సుతారి రమేష్, శ్రీనివాస్ గౌడ్, మల్లేశం, చిప్ప నర్సింహులు ఉన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును అరెస్టు చేయడం ముఖ్యమంత్రి చేతకాని తనానికి నిదర్శనంగా కనపడుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు ఆరోపించారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, సోసైటి చైర్మెన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డిలతో కలిసి వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఇంటిమీద దాడి చేసిన వారిపై పోలీస్ కమిషనర్ వద్ద ఫిర్యాదు చెయ్యడానికి వెళ్లిన హరీశ్ రావును, మిగతా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులను అక్రమ అరెస్టును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి దిగజారుడు పనులు చేస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో రైతు బంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు హాజరైనారు.

రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్

నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులను శుక్రవారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేసి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ఇంటికి వస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సవాల్ చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలందరూ తరలిరావాలంటూ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని సాయంత్రం వదిలిపెట్టారు. ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ-మర్కుక్

మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అరెస్టును ఖండిస్తూ జరుగుతున్న నిరసనల దృష్ట్యా మర్కుక్ మండల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులను మర్కుక్ పోలిసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో తాజా మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఫ్యాక్స్ వైస్ చైర్మెన్







బాలరాజు, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులున్నారు.

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిహెచ్. రాజేశ్వరరావు

మాజీ మంత్రి , ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును హౌస్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిహెచ్. రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హరీష్ రావును హౌస్ అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. శేరులింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ తనఅనుచర్లతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. దాడికి పాల్పడి వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ పార్టీకి, కార్యకర్తలకు అరెస్టులు కొత్త కాదని రాష్ట్రం కోసం 14 యేండ్లు ఎన్నో ధర్నాలు,అరెస్టులు, లాఠీచార్జీలు, కేసులు అనుభవించిన చరిత్ర ఉందని బీఆర్ఎస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. శుక్రవారం రాయపోల్ పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లలో ఉంచడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి పిట్ట బెదిరింపులతో ప్రభుత్వం అణిచివేయాలని చూస్తే మరో ఉద్యమానికి ఈ ప్రభుత్వంపై కార్యచరణ చేయాల్సి వస్తుందన్నారు. ఇదే తరహాలో మునుముందు పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఏ కార్యక్రమాలైనా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదు. ఈ నాలుగు ఏళ్ల పార్టీ కోసం కష్టపడి పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చిన విజయవంతంగా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, మాజీ సర్పంచ్ రామ చంద్రం గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన తీసుకొచ్చిందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని వారిది నిర్బంధ పాలనని బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రశ్నించే గొంతుకలను జర్నలిస్టులపై దాడులు అరెస్టులు చేయడమే పనిగా పెట్టుకుంద`న్నారు.మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలతో పాటు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల పట్ల ఒక తీరుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల ఒక తీరుగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ-గజ్వేల్

పోలీసులను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి గజ్వేల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వెంటనే అరెస్టు చేయాలని చేయకుంటే రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూని చేసి అపహాస్యం చేస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ గుండాలతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయించడం సీఎంకు సిగ్గుచేటని వారు విమర్శించారు. అరికపూడి గాంధీ అతని అనుచరులపై 307 కేసును బుక్ చేయాలని వారి డిమాండ్ చేశారు. మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడం విడ్డూరం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జాకీర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాస్ శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు నేతి చిన్న సంతోష్, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

బీఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టును, మాజీమంత్రి హరీశ్ రావు గృహనిర్బంధాన్ని ఖండిస్తునామని మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసం పై జరిగిన దాడిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిద్ధిపేట నియోజక వర్గంలోని ఐదు పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుల ందరిని అక్రమంగా అరెస్ట్ చేసి ఉదయం ఐదు గంటల నుంచి నిర్బంధించడం సరికాదన్నారు. తాము శాంతియుతంగానే ఉన్నామని రెచ్చగొట్టేటు వంటి విధంగా పోలీసుల చర్యలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అరెస్ట్ చేసిన నాయకులందరిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ లో బీఆర్ఎస్ నాయకుల జగదేవపూర్ ఎస్ ఐ చంద్రమోహన్ పై స్థాయి అధికారుల సూచన మేరకు ముందస్తు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అరెస్టులతో నిరసనలు ఆపలేరు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా స్వామ్యని ఖుని చేస్తుంది అని పేరుకే ప్రజా పాలన కానీ చేసేది అంత నియంత పాలన అన్నారు. ఇకనైనా అక్రమ అరెస్టులు మానుకోవాలి అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజి కొండపోచమ్మ చైర్మెన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, మాజి కో ఆప్షన్ ఏక్బాల్ , మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, ఎంపీటీసీల ఫోరమ్ మాజీ జిల్లా కిరణ్ గౌడ్, ఉన్నారు.

నవ తెలంగాణ - మిరుదొడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పలన ముసుగులో నియంత్రణ పాలన కొనసాగిస్తుందని అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని వారు తెలిపారు. నేడు ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ప్రజలు త్వరలో వారికి గుణపాఠం చెబురని తెలిపారు. అక్రమ అరెస్టులో బీఆర్ఎస్ నాయకులు బోయ శ్రీనివాస్,ఉశ్నెంగల నరేష్,అయితం శ్రీనివాస్,సంద సిద్దిరాములు,తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు సరికాదు



నవతెలంగాణ-జోగిపేట

బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావును గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ డిబీ. నాగభూషణం అన్నారు. శుక్రవారం జోగిపేటలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడంతోపాటు మాజీమంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కాదు అప్రజాస్వామిక పాలన సాగుతున్నట్టు స్పష్టంగా అర్థమవుతున్నదన్నారు. అక్రమంగా కౌశిక్‌రెడ్డి ఇంటిపై గుండాలతో దాడి చేయడమే కాకుండా, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని బలవంతంగా వ్యాన్లలో కుక్కి వంద కిలోమీటర్లు తిప్పడం దుర్మార్గమన్నారు.అదుపులోకి తీసుకున్న వారిని, హరీశ్‌రావు పట్ల దురుసుగా ప్రవర్తించిన అధికారుల పట్ల, కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావును కలవడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, సీనియర్ నాయకులు పి.జైపాల్ రెడ్డిలను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, సంతోష్, బిర్ల శంకర్, నాయికోటి అశోక్, మొగులయ్య, దాసరి దుర్గయ్య, గోపాల్, ఖాజా పాషా, ఎండీ.గోరె, జహంగీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయాల్లో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలను అతికించాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని 22 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాలకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలను అతికించాలని ఎంపీడీవో శశి ప్రభ సూచించారు. మండలాభివృద్ధి కార్యాలయ సిబ్బందితో కలిసి డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2019-20 ప్రకారం 18 ఏళ్ల నిండిన వారు ఓటరుగా దరఖాస్తు చేసుకోగా అర్హులైన వారందరికి ఓటు హక్కు వచ్చిందన్నారు. అయితే వారి ఓటు కుటుంబ సభ్యులతో అనుబంధంగా కాకుండా జనరల్ లిస్టుల్లో నమోదు అయిందన్నారు. గ్రామపంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ లిస్టు తయారుకాకపోవడంతో కుటుంబ సభ్యులకు చెందిన వార్డుల వారీగా పంచాయతీ కార్యదర్శులు ఓటరు లిస్టును తయారు చేశారన్నారు. కాబట్టి ఇంకెవరైనా ఓటు హక్కు వచ్చినప్పటికీ వార్డులకు సంబంధించిన ఓటరు జాబితాలో లేనట్లయితే మళ్లీ గ్రామ కార్యదర్శులను సంప్రదించి వార్డుల వారిగా నమోదుకు దరఖాస్తులు చేసుకోవడానికి డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులను పంచాయతీలలో ప్రదర్శిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామానికి చెందిన స్రవంతి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.14,500 చెక్కును, మాడశెట్పల్లి గ్రామానికి చెందిన శైలజకు రూ.11500 చెక్కును శుక్రవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. సురేష్ గౌడ్ దత్తు రాజు శంకర్ గౌడ్ యాదల్ కోణం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



గణనాథుని వద్ద ఘనంగా కుంకుమార్చన

నవతెలంగాణ-హత్నూర



మండల పరిధిని కాసాల 12 వార్డు దౌల్తాబాద్‌లో గణనాథుని వద్ద కుంకుమార్చన పూజా కార్యక్రమాలను మాణిక్ పంతులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కిష్టారెడ్డి, సందీప్ రెడ్డి (సన్నీ), సత్యనారాయణ, బక్క రవి, సత్యనారాయణ గౌడ్, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్దశంకరంపేట పట్టణంలోని తిరుమలాపూర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో వినాయకునికి శుక్రవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ మాజీ ఎంపీటీసీలు ఆర్యవైశ్య సంఘం బాధ్యులు నాయకులు సుభాష్ గౌడ్ సురేష్ గౌడ్ కోణం అంజయ్య కందుకూరి రవీందర్ సంతోష్ కుమార్. రాఘవేందర్ రాగం సిద్దేశ్వర్ రవి యాడుల్ శ్రీనివాస్ అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చనలు..

తిరుమలాపూర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారాలతో పసుపు కుంకుమలతో ప్రత్యేకంగా మహిళలు సామూహికంగా కుంకుమార్చన నిర్వహించారు...

మహంకాళి గణనాథుని వద్ద అన్న ప్రసాద వితరణ

నవ తెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి దేవాలయంలో వెలసిన గణనాథుని వద్ద మహంకాళి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న ప్రసాద వితరణ దాత టేక్మాల్ గ్రామనికి చెందిన సుబేదార్ సత్యనారాయణ (ఎస్ఐ) కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదితనంతరం అన్న ప్రసాద దాతను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహంకాళి ఆలయం వద్ద కొలువుదిరిన గణనాథుడు గత ఏడు రోజులుగా పూజలు అందుకుంటున్నాడు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగిందని మహంకాళి గణేష్ ఉత్సవ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని వివిధ పార్టీల ముఖ్య నేతలతో పాటు, మండల ప్రజలు, మహిళలు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథున్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గణేష్ మండపం వద్ద అన్న ప్రసాదం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ గల్లీలో గణేష్ మండపం వద్ద నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ గావించారు. హిందూ సంప్రదాయాల ప్రకారం మొట్టమొదటగా వినాయకుడికి పూజ చేస్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న" అని విశ్వాసంతో అన్న ప్రసాద దానం చేయడం జరిగిందన్నారు. రుచికరమైన వంటలతో మిఠాయిలతో సహా అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో జీడి తిరుపతి గౌడ్, జీడి పరిషగౌడ్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి, బజార్ మహేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, జిట్టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దాడి చేయడాన్ని నిరసిస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అర్ధరాత్రి నుంచి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైలారం బాబు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, వల్లూరు గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్, వల్లూరు మాజీ సర్పంచ్ నర్సింలు, తాజా మాజీ సర్పంచులు, నాయకులు శ్రీనివాస్, జోగు జీవన్ కుమార్, ఎండీ ఫరీద్, శ్యామ్ రాజు, సిద్దా గౌడ్, నరేష్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.